

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 229 | శుక్రవారం 15 -08 -2025 | పేజీలు : 12 | వెల-3




# పులివెందులలో టీడీపీ ఘనవిజయం

2లో

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో 6716 ఓట్లతో.. వైకాపా అభ్యర్థి హేమంత్ రెడ్డి పై తెదేపా అభ్యర్థి మా రెడ్డి లతారెడ్డి విజయం సాధించారు.

ఒంటిమిట్ట

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలో 12780 ఓట్లతో.. వైకాపా అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి పై తెదేపా అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి అద్దాలూరు విజయం సాధించారు.

పులివెందుల

కడప పులివెందుల చీఫ్ బ్యూరో ఆగస్టు 14 పల్లె వెలుగు

## అసలైన ప్రజా తీర్పు అంటే ఇదే!: పవన్ కల్యాణ్



పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం

గెలుపొందిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

ఇదే అసలైన ప్రజా తీర్పు అని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయని వ్యాఖ్య

గతంలో దాడులు, బెదిరింపులతో నామినేషన్లు వేయనీయలేదని ఆరోపణ

30 ఏళ్ల తర్వాత పులివెందులలో స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కలిగిందన్న పవన్

ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు

2లో

కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కచ్చితంగా ప్రజాస్వామ్య విజయమని, ఎన్నో ఏళ్ల తర్వాత ఈ ప్రాంత ప్రజలు తమకు నచ్చిన వారికి ఓటు వేసుకోగలిగారని ఆయన అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. “జడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు. పులివెందుల, ఒంటిమిట్టల్లో ప్రజాస్వామ్యయుత పోటీ ద్వారా అసలైన ప్రజా తీర్పు వెలువడింది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన టీడీపీ అభ్యర్థులు సాధించిన విజయం కచ్చితంగా ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవం

## ప్రజలకు చంద్రబాబు, పవన్ శుభాకాంక్షలు





79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు

భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతోందన్న సీఎం చంద్రబాబు

దేశ ఐక్యత కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలన్న డిప్యూటీ సీఎం పవన్

దేశ సమగ్రతకు సమైక్యంగా పనిచేద్దామని నేతల పిలుపు

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నాహాలు జరుగుతున్న వేళ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర, దేశ ప్రజలకు తమ శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్రత, ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ సమైక్యంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. “దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచ దేశాలలో అన్ని విధాలా బలమైన శక్తిగా భారతదేశం ఎదుగుతున్న తరుణం ఇది. ఇటువంటి సమయంలో దేశ సమగ్రతకు, భద్రతకు, ప్రగతికి సమైక్యంగా కృషి చేసేందుకు ఈ సందర్భంగా సంకల్పిద్దాం...” అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.“ 79వ స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశం. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే.

-మిగతా2లో

## ఎనలేని చరిత్ర.. సిక్కోలు ఘనత



మహాత్ముడి నడిచిన నేల

ఎందరో వీరులను కన్నభూమి

2లో

ఉద్యమాల గడ్డగా శ్రీకాకుళం

నేడు జిల్లా ఆవిర్భావ దినోత్సవం

క్రీస్తు శకం 1948లో జమీందారీ వ్యవస్థను రద్దుచేసిన తర్వాత ఇఛ్ఛాపురం, పార్వతీపురం, విజయనగరం సంస్థానాలన్నీ కలిపి విశాఖపట్నం అతిపెద్ద జిల్లాగా ఏర్పడింది. విశాఖ జిల్లా పెద్దదవడంతో పరిపాలనా పరమైన చిక్కులు ఏర్పడ్డాయి. దీనితో 1950 ఆగస్టు 15న శ్రీకాకుళం జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పట్లో షేక్‌అహ్మద్‌ను జిల్లాకు తొలి కలెక్టర్‌గా నియమించారు.

## నేడో రేపో బీజేపీ రాష్ట్ర కమిటీ!



2లో

ఆగమేఘాలపై ఢిల్లీకి రాంచందర్‌రావు

## ఇంగ్లీష్ మార్కుల సమస్య...

నీట్ ర్యాంకర్, దివ్యాంగ విద్యార్థికి అండగా నిలిచిన మంత్రి నారా లోకేశ్

తిరుపతికి చెందిన హరిహర బ్రహ్మారెడ్డికి నిబంధనల కారణంగా మెడికల్ సీటుకు ఆటంకం

ఇంటర్ మెమోలో ఇంగ్లీష్ సబ్జెక్టు మినహాయింపుతో తలెత్తిన సమస్య

మంత్రి లోకేశ్ చొరవతో ప్రత్యేక జీవో ద్వారా కనీస మార్కులు

2లో



సాంకేతిక నిబంధనల కారణంగా మెడికల్ సీటు కోల్పోయే ప్రమాదంలో ఉన్న ఓ దివ్యాంగ విద్యార్థికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించి అండగా నిలిచారు.

## మీదొక పార్టీ... మీరొక నాయకుడు!: జగన్ హాట్‌లైన్ వ్యాఖ్యలపై షర్మిల ఫైర్



రాహుల్-బాబు హాట్‌లైన్ వ్యాఖ్యలపై జగన్‌కు షర్మిల కౌంటర్

మోదీ, అమిత్ షాతో జగన్‌కే అసలైన హాట్‌లైన్ ఉందని వ్యాఖ్యలు

మోదీకి జగన్ దత్తపుత్రుడిలా మారారంటూ తీవ్ర విమర్శ

అసెంబ్లీకి వెళ్లరు, పార్లమెంటులో మాట్లాడరు అని ఫైర్

ప్రత్యేక హోదా, పోలవరంపై పోరాడే ధైర్యం లేదని ఎద్దేవా

2లో

# ఎనలేని చరిత్ర.. సిక్కోలు ఘనత

జిల్లా ఏర్పడి నేటికి 75 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆవిరావే దినోత్సవం సందరరేగా సిక్కోలు ప్రాముఖ్యత, స్వాతంత్ర్య ఉద్యమంలో జిల్లావాసుల పాత్ర, వివిధ రంగాల్లో జిల్లాఖ్యాతిని ఇనుమడింపజేసిన ప్రముఖల చరిత్ర గురించి తెలుసుకుందాం క్రీస్తు శకం 1948లో జమీందారీ వ్యవస్థను రద్దుచేసిన తర్వాత ఇఛాపురం, పార్వతీపురం, విజయనగరం సంస్థానాలన్నీ కలిపి విశాఖపట్నం అతిపెద్ద జిల్లాగా ఏర్పడింది. విశాఖ జిల్లా పెద్దదవడంతో పరిపాలనా పరమైన చిక్కులు ఏర్పడ్డాయి. దీనితో 1950 ఆగస్టు 15న శ్రీకాకుళం జిల్లాను ఏర్పాటు చేశారు. అప్పట్లో షేక్అహ్మద్‌ను జిల్లాకు తొలి కలెక్టర్‌గా నియమించారు. జిల్లా ఏర్పడి నేటికి 75 ఏళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆవిరావే దినోత్సవం సందరరేగా సిక్కోలు ప్రాముఖ్యత, స్వాతంత్ర్య ఉద్యమంలో జిల్లావాసుల పాత్ర, వివిధ రంగాల్లో జిల్లాఖ్యాతిని ఇనుమడింపజేసిన ప్రముఖల చరిత్ర గురించి తెలుసుకుందాం.

**మహాత్ముడి నడిచిన నేల..** బ్రిటీష్ సామ్రాజ్యంపై అహింసే ఆయుధంగా పోరాడిన మహాత్మాగాంధీజీ.. స్వాతంత్ర్య పోరాటం తీరుతెన్నులు తెలుసుకునేందుకు 1927 డిసెంబరు 2న శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. అప్పట్లో మూడు రోజులు ఇక్కడ గడిపారు. తొలిరోజున పాలకొండ రోడ్డులోని ఎంబాడ హనుమంతురావు ఇంట్లో బస చేశారు. ప్రస్తుతం ఈ ఇంటిని గాంధీజీ బస చేసిన చిహ్నంగా ఉంచేశారు. తర్వాత ఖాదీ పరిశ్రమ అభివ ృద్ధి తీరుతెన్నులు కూడా అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నేసిన ఖద్దరు పరిశీలించి నేత కార్మికులను ప్రశంసించారు. అదేరోజు మున్సిపల్ గ్రౌండ్‌లో బహిరంగ సభలో ప్రసంగించారు. దేశ సార్వభౌమాధికారం కోసం జరుగుతున్న పోరాటాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు వీలుగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన రావడంతో గాంధీజీ వారిని అభినందించారు.

**కలం వీరుల కన్న భూమి...** ఎందరో కలం వీరులకు జన్మనిచ్చి జిల్లా పునీతమైంది. ఆచంట వెంకట సౌఖ్యాయన శర్మత.. తెలుగు పత్రికా రంగానికి శ్రీకారం చుట్టారు. 1881లో సుజాత ప్రమోదిని అనే పత్రికను, 1903లో కల్పలత అనే పత్రికను నెలకొల్పారు. పలు విజ్ఞాన అంశాలను ఆ పత్రికల్లో ప్రచురించేవారు. 1904లో రాజమండ్రి నుంచి వెలువడిన 'ఆంధ్రకేసరి' పత్రికా సంపాదకులు డా.చిలకూరి నారాయణరావు శ్రీకాకుళం జిల్లా వారే. వ్యవహార భాషోద్యమ పిడుగు 'గిడుగు వెంకట రామమూర్తి' ఈ జిల్లాలోని పర్వతాలపేట అగ్రహారానికి చెందినవారే. ఆయన 'తెలుగు' పత్రికను ఏడాదిపాటే నడిపినా.. దానిని వ్యవహారిక భాషోద్యమ దీపికగా మలిచారు. సవర భాషకు లిపిని, నిఘంటువును, వ్యాకరణాన్ని రూపొందించి భాషా వేత్తగా, శ్రీముఖలింగం ఆలయ శాసనాలను వెలుగులోకి తెచ్చిన శాసన పరిశోధకుడిగా రామ్మూర్తి పంతులు చరితార్థుడు. తెలుగుకు, ఒరియాకు భిన్నమైన సవరభాషను ఆయన నేర్చుకుని.. 'ఫొనెటిక్స్' లిపిని కనుగొన్నారు. ఆతర్వాత బ్రిటీష్ ప్రభుత్వం రామ్మూర్తి ఫొనెటిక్ లిపిని ఆమోదించింది. 1933లో ఇంగ్లీషు నిఘంటువును గిడుగు రామ్మూర్తి, ఆయన కుమారుడు సీతాపతి రూపొందించారు. సీతాపతి కూడా తండ్రి అడుగుజాడల్లోని నడిచి 1940లో భారతి పత్రికకు సంపాదకుడిగా పనిచేశారు. ఆధునిక జర్నలిజానికి బాటలు వేసిన తాపీ ధర్మారావు స్వస్థలం.. బరంపురం. ఈయన బరంపురం నుంచే 'కాగడా', 'ప్రజామిత్ర' పత్రికకు సంపాదక బాధ్యతలు నిర్వహించారు. 1923లో నరసన్నపేటకు చెందిన పొట్నూరు స్వామివాబాబు కళింగవైశ్యుల్లో ఉన్న మూఢాచారాల నిర్మూలనకు 'వైశ్య' అనే పత్రికను నడిపారు. ఇఛాపురానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పుల్లెపు శ్యామసుందరరావు ప్రజావాణి పత్రికను నడిపారు.

**మాకొద్దీ తెల్లదొరతనం... గరిమెళ్ల సాహిత్యం..** మాకొద్దీ తెల్లదొరతనం అన్న స్వాతంత్ర్య సమరయోధుడు, సాహితీ ఉద్యమకర్త గరిమెళ్ల సత్యనారాయణ కూడా ఈ జిల్లా వాసే. 1893లో పోలాకి మండలం ప్రియాగ్రహారంలో జన్మించారు. గాంధీజీ పిలుపుతో జాతీయోద్యమంలో పాల్గొని 162 పదాలతో 'మాకొద్దీ తెల్లదొరతనమూ దేవా! మాకొద్దీ తెల్లదొరతనమూ.. మా ప్రాణాలపై పొంచి మానాలు హరియించే' అనే పాటను రాశారు. ఈ గేయం తెల్లదొరల గుండెల్ని జల్లుమనిపించింది. 'స్వరాజ్య గీతాలు' రాసినందుకు గరిమెళ్లకు బ్రిటీష్ ప్రభుత్వం రాజద్రోహం నేరం కింద రెండేళు ్ల జైలు శిక్ష విధించింది. గరిమెళ్ల గేయకవి, నాటకకర్త, సంస్కర్త, అనువాదకుడు. అన్నింటికి మించి ఆదర్శనీయుడు, దేశభక్తి గల భారతీయుడు. వైద్యసౌకర్యం కొరత వల్ల .. తీవ్ర అనారోగ్యంతో 1952 డిసెంబర్ 18న మ ృతి చెందారు..

**సంస్క ృతికి ప్రతీక పొందూరు సన్నఖాదీ..** ఖాదీని గంగా నదిగా భావిస్తే.. పొందూరు ఖాదీని గంగా నదికి జన్మనిచ్చిన గంగోత్రిగా అభివరి?ంచవచ్చు అని గాంధీజీ మనుమరాలు తారాగాంధీ అభివరి?ంచారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఉప్పు, చరఖా, ఖాదీ తెల్లవారి గుండెల్లో దడ పుట్టించాయి. గాంధీజీ పిలుపు మేరకు విదేశీ వస్తు బహిష్కరణ, వస్త్ర దహనంలో ఉద్యమం పతాకస్థాయికి చేరుకుని ఖాదీ స్వదేశీ ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఆంధ్ర ప్రాంతంలో అప్పటికే బాగా వాడుకలో ఉన్న సన్న నూలు వస్త్రాలు 1921లో గాంధీజీ ద ృష్టికి వచ్చాయి. అవి నిజంగా చేతి వడుకు నూలుతో నేసిన వస్త్రాలేనా..? అని గాంధీజి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన ఆ వడుకు, నేత విధానాలను పరిశీలించి నివేదికను సమర్పించాలని తన కుమారుడు దేవదాసు గాంధీజీని పురమాయించారు. దేవదాసుగాంధీజీ పొందూరు, అంపోలు, బొంతలకోడూరు తదితర ప్రాంతాల్లోని పర్యటించి.. ఖాదీని పరిశీలించి చేతి వడుకు నూలుతో నేసిన వస్త్రాలేనని గాంధీజీకి చెప్పారంట. ఈ విషయాన్ని బాపూజీ అప్పట్లో 'యంగ్ ఇండియా' పత్రికల్లో ప్రకటించారు. అప్పటి నుంచి శ్రీకాకుళం జిల్లా సన్ననూలు వస్త్రాలకు, పొందూరు ఖాదీ వస్త్రాలకు అఖిల భారత స్థాయిలో ఎనలేని ప్రచారం, ఆదరణ లభించాయి.

**ఉద్యమాల గడ్డ శ్రీకాకుళం...** దేశంలో శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక స్థానముంది. నేటి విప్లవ పార్టీలకు జిల్లాతో ఎనలేని సంబంధముంది. దేశచరిత్రలోనే శ్రీకాకుళోద్యమం కీలకమైనది. 1967లో భూస్వాముల పెత్తనానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభమైంది. జిల్లాకు చెందిన ఉద్యమకారులంతా గిరిజనులకు బాసటగా నిలిచారు. ఆ తర్వాత నక్సల్‌బరీ ఉద్యమం మొదలైంది. పాతపట్నం, సోంపేట, సారవకోట, పలాస, మందస వంటి ప్రాంతాల్లో ఉద్యమం తీవ్రం దాల్చింది. శ్రీకాకుళం నక్సల్‌బరీ ఉద్యమంలో సుమారు 400 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. సోంపేట బీలలో థర్మల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు రెండున్నరేళ్లుగా ఉద్యమించి.. ముగ్గురు ప్రాణాలు అర్పించారు. వందలాది మంది గాయపడ్డారు. కాకరాపల్లి తంపర భూముల్లో థర్మల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడుతున్న జనంపై పోలీసులు కాల్పులు ఘటనలో ఇద్దరు మ ృతి చెందడంతో మరో ఉద్యమం తీవ్రతరమైంది.

**మల్లువీరుడు.. కోడి రామ్మూర్తినాయుడు..** కోడి రామ్మూర్తినాయుడు.. ఈ పేరు తెలియనివారులేరు. ఆయన స్వయంక ృషితో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ప్రతిభను ప్రదర్శించారు. సాముగరిడీలు, కుస్తీల వంటి స్వదేశీ మెలకువల నుంచి పేర్లర్‌బార్, హారిజాంటల్‌బార్, రోమన్‌రాగ్స్ వంటి విదేశీ మెలకువలనూ నేర్చుకున్నా.. ఆయన్ని మహాబలుడిని చేసింది మాత్రం భారతీయ యోగశాస్త్రం. ప్రాణాయామం, జల, వాయుస్తంభన విద్యలను శారీరక బలప్రదర్శలకు జోడించడం వల్లనే ఆయన మల్లువీరుడయ్యారు. ఉక్కు గొలుసులను శరీరానికి చుట్టుకొని, ఊపిరి బిగించి వాటిని పటాపటా తెంచడం, బంపర్లు పట్టుకుని రెండు చేతులతో రెండు కార్లను నిలిపివేయడం, పెద్దబండరాతిని ఛాతిపై ఉంచి సమ్మెటలతో ముక్కలు చేయించుకోవడం, ఛాతిపై చెక్క బల్లను వేయించి దానిపై ఏనుగును ఐదు నిమిషాలు నిలబెట్టుకోవడం.. రామ్మూర్తినాయుడు సాహస ప్రదర్శనల్లో ప్రధానమైనవి. శ్రీకాకుళంలో రామ్మూర్తినాయుడు స్టేడియం.. బెంగళూరలో రామ్మూర్తినాయుడు స్ట్రీట్, విజయనగరంలో కోడిరామ్మూర్తినాయుడు వ్యాయామశాల... ఇలా కొన్ని ఆయన గుర్తులుగా మిగిలి ఉన్నాయి.

**ప్రపంచ క్రీడావనిలో గుబాళించిన తెలుగు మల్లి..** అంతర్జాతీయస్థాయిలో అంతంతమాత్రంగా ఉన్న భారత క్రీడా కౌశలాన్ని సమున్నతస్థానానికి తీసుకువెళ్లేందుకు ఓ ధ్రువతారగా వెలిగింది కరణం మల్లీశ్వరి. మహిళలెవ్వరూ ఆసక్తిచూపని దశలో వెయిట్‌లిఫ్టింగ్ క్రీడలో అసమాన ప్రతిభ కనబరిచి..

ఆమె సూర్తిగా నిలిచారు. తొలుత గ్రామస్థాయి పోటీల నుంచి ప్రారంభమైన ఆమె జైత్రయాత్ర నిరాటంకంగా కొనసాగింది. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో రికార్డులు సాధించిన మల్లీశ్వరి చైనాలోని గ్యాంగ్‌ఝూలో జరిగిన ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని భారత్‌కు మూడు స్వర?పతకాలను తెచ్చిపెట్టారు. ఇప్పటివరకూ 30అంతర్జాతీయ పతకాలను సాధించిన మల్లీశ్వరికి అర్జున అవార్డు, రాజీవ్ ఖేల్‌రత్న అవార్డులను ప్రభుత్వం అందజేసింది.

మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఉపఎన్నికలో డిపాజిట్ కోల్పోయిన వైఎస్‌ఆర్సిపి . కూటమి అభ్యర్థి బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి కి 6735 ఓట్లు. వైస్సార్సీపీ అభ్యర్థికి కేవలం 685 ఓట్లు. 6050 ఓట్ల మెజారిటీ తో కూటమి అభ్యర్థి లతా రెడ్డి ఘనవిజయం. సాధించింది అలాగే ఒంటిమిట్ట జడ్పిటిసి టిడిపి అభ్యర్థి క ృషా?రెడ్డి 6262 మెజార్టీతో గెలుపొందారు. వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి కి 6351 ఓటు రాగా టిడిపి అభ్యర్థి క ృషా?రెడ్డికి 12,505 ఓట్లు పోలయ్యాయి. గెలుపొందినఅభ్యర్థులకు డిక్లరేషన్ అందజేశారు.

## అసలైన ప్రజా తీర్పు అంటే ఇదే!: పవన్ కల్యాణ్

గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో... కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ... ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చు. పులివెందులలో పోటీ ఉండటం వల్లే... ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ తీర్పు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీలో లేకుండా చేసుకొంటూ వచ్చారు. ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో పోటీకి ఆస్కారం కలిగింది. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారు అంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకొంటోంది. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సాగింది. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారు. పోలింగ్ సాగింది. ఎన్నికల నిర్వహణ మూలంగా ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడింది. ఈ ప్రక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగింది. ఎన్నికలు సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు సంయమనంతో వ్యవహరించారు. పోలింగ్ సందరరేలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవం: ప్రజలకు చంద్రబాబు, పవన్ శుభాకాంక్షలు

దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలి. నుదిటి సిందూరం చూసి కాల్చి చంపేసే ఉగ్ర మూకలను తుదముట్టించి, వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలున్నాయి. రక్షణ , అంతరిక్ష రంగాల్లో అభేద్యమైన స్థాయికి మన భారతదేశం చేరుతున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దాం. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ద ృఢ నాయకత్వంలో రక్షణపరంగానే కాకుండా ఆర్థికంగా పటిష్ఠ స్థితిలో ఉంటూ... అంతర్జాతీయంగా మూడో స్థానానికి చేరువయ్యాం. దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యత... జైహింద్!" అంటూ పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు.

## నేడో రేపో బీజేపీ రాష్ట్ర కమిటీ!

బీజేపీ రాష్ట్ర కమిటీపై కసరత్తు క్లైమాక్స్‌కు చేరింది. నేడో రేపో కమిటీ ఏర్పాటు కానుంది. జాతీయ నాయకత్వం పిలుపుమేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు గురువారం మధ్యాహ్నం ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కమిటీ సభ్యులపై ఆయన ఇప్పటికే రాష్ట్ర పార్టీ ముఖ్యులు, సీనియర్ నాయకులతో పలు దఫాలుగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ పర్యటన సందరరేగా జాబితాకు ఆయన పార్టీ అధినాయకత్వంతో ఆమోద ముద్ర వేయించుకోనున్నారని పేర్కొన్నాయి. 8 మంది ఉపాధ్యక్షులు, ఏడుగురు కార్యదర్శులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, కోశాధికారితో కలిపి మొత్తం 19 పదవుల్లో మహిళలకు మూడోవంతు కేటాయించనున్నారు. ఈసారి బీసీలకు ఎక్కువ పదవులు దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి కోసం ఏకంగా 26 మంది సీనియర్ నాయకులు పోటీపడుతున్నట్లు సమాచారం.

## మీదొక పార్టీ... మీరొక నాయకుడు!: జగన్ హాట్‌లైన్ వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

వైసీపీ అధినేత జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, చంద్రబాబుకు మధ్య హాట్‌లైన్ ఉందంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అసలైన హాట్‌లైన్ జగన్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మధ్యే ఉందని ఆమె ఎదురుదాడి చేశారు. మోదీకి దత్తపుత్రుడిగా మారి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, కనీసం అసెంబ్లీకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె విమర్శించారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన షర్మిల, జగన్ తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పచ్చకామెర్లు ఉన్నవారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. తెరవెనుక రాజకీయాలు, పొత్తులు పెట్టుకోవడం జగన్‌కు అలవాటు కాబట్టే అందరూ అలాగే చేస్తారని అనుకుంటున్నారు. రాహుల్ గాంధీకి చంద్రబాబుతో ఎలాంటి హాట్‌లైన్ లేదు. ఈ హామీ మేము ఇవ్వగలం. మరి, మీకు మోదీ, అమిత్ షాలతో హాట్‌లైన్ లేదని బైబిల్‌పై ప్రమాణం చేసి చెప్పగలరా?" అని జగన్‌ను ఆమె నిలదీశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ పూర్తిగా బీజేపీకి దాసోహమయ్యారని షర్మిల ఆరోపించారు. "మోదీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని అధికారంలోకి వచ్చిన మీరు, ఆ తర్వాత అదే మోదీకి ఎన్నోసార్లు సాగిలపడ్డారు. బీజేపీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చారు. గంగవరం పోర్టు వంటి ఎన్నో విలువైన ప్రాజెక్టులను మోదీ మనుషులకు కట్టబెట్టారు. చివరికి బీజేపీ నేతలకు ఎంపీ పదవులు కూడా ఇచ్చారు. దీన్ని అక్రమ పొత్తు అనాలా? లేక రాజకీయ వ్యభిచారం అనాలా?" అని ఆమె ప్రశ్నించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీజేపీని ఒక మతతత్వ పార్టీగా అభివరి?స్తూ అన్ని వేదికలపైనా తీవ్రంగా వ్యతిరేకించారని షర్మిల గుర్తుచేశారు. కానీ, ఆయన కొడుకునని చెప్పుకునే జగన్, అదే బీజేపీకి దత్తపుత్రుడిగా మారడం సిగ్గుచేటని విమర్శించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణికం ఠాగూర్‌ను 'ఎవడు వాడు' అన్నట్లుగా జగన్ మాట్లాడటం ఆయన సంస్కారహీనతకు నిదర్శనమని మండిపడ్డారు. "మోదీకి వ్యతిరేకంగా పోరాడే దమ్ము మీకుందా అని మాణికం ఠాగూర్ విసిరిన సవాలుకు ఇప్పటికీ సమాధానం చెప్పలేదు. మీకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి లిక్కర్ స్కామ్‌పై సంజాయిషీ ఇవ్వండి. నాసిరకం బ్రాండ్లకు ఎందుకు అనుమతి ఇచ్చారో, నగదు రూపంలోనే ఎందుకు అమ్మకాలు జరిపారో వివరించండి" అని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేదని, పార్లమెంటుకు వెళ్లి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు ఎత్తు గురించి అడిగే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం అసెంబ్లీలో, దేశం కోసం పార్లమెంటులో పోరాడలేరు కానీ... మీదొక పార్టీ, మీరొక నాయకుడు... అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఇంగ్లీష్ మార్కుల సమస్య... నీట్ ర్యాంకర్‌ను ఆదుకున్న మంత్రి లోకేశ్

ఆయన చొరవతో విద్యార్థి వైద్య విద్య కలను సాకారం చేసుకునే అవకాశం దక్కింది. గతంలో ఐఐటీ, ఎన్ఐటీ ర్యాంకర్లకు ఇదే తరహాలో సాయం చేసిన లోకేశ్, ఇప్పుడు నీట్ ర్యాంకర్‌కు బాసటగా నిలిచి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో ఐఐటీ, ఎన్ఐటీ ర్యాంకర్లకు ఇంటర్ మార్కుల మెమో విషయంలో తలెత్తిన ఇబ్బందులపై తక్షణమే స్పందించి 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన మంత్రి నారా లోకేశ్ నేడు నీట్ ర్యాంకర్ కు అండగా నిలిచారు. తిరుపతికి చెందిన దివ్యాంగ విద్యార్థి దాసారెడ్డి హరిహర బ్రహ్మారెడ్డి ఇంటర్ బైపీసీ ఇంగ్లీష్ మీడియంలో చదివాడు. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్ లో ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ కింద ఇంగ్లీష్ ఎంచుకోకుండా మినహాయింపు ఉంది. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో దివ్యాంగ కేటగిరీలో 1174వ ర్యాంక్ సాధించిన హరిహర బ్రహ్మారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించే అవకాశం ఉంది. ఈ నెల 19న కౌన్సిలింగ్ కు హాజరుకావాల్సి ఉంది.

అయితే నీట్ నిబంధనల ప్రకారం ఇంటర్ లో తప్పనిసరిగా ఇంగ్లీష్ ను ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ గా ఎంచుకోవాలి. ఇంటర్ మార్కుల మెమోలో ఫస్ట్ లాంగ్వేజ్ అనే కాలమ్ వద్ద '%జు%' (ఎగ్జెంప్టెడ్) అని ఉండటంతో మెడికల్ సీటు కోల్పోతామని విద్యార్థితో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ మంత్రి నారా లోకేశ్ ను ఆశ్రయించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి లోకేశ్.. గతంలో ఐఐటీ, ఎన్ఐటీ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీస మార్కులు 35 కలుపుతూ జారీ చేసిన ప్రత్యేక జీవో ద్వారానే బైపీసీ విద్యార్థికి కూడా మార్కుల మెమోలో కూడా కనీస మార్కులు కలిపి సమస్యను పరిష్కరించారు. తక్షణమే స్పందించి తమకు అండగా నిలవడం పట్ల మంత్రి నారా లోకేశ్ కు విద్యార్థి, తల్లిదండ్రులు క ృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచ యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం త్రి వర? కాంతుల తో మెరిసిపోతుంది. 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల పురస్కరించుకొని దేవాలయ అధికారులు జాతీయ జెండాను ప్రతిబింబించేలా విద్యుత్తు దీపాలతో దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయం రాత్రి సమయంలో విద్యుత్ దీపాల నడుమ త్రివర? కాంతులతో రామప్ప దేవాలయం కొత్త రూపాన్ని భక్తులకు కనువిందు చేస్తూ కనపడుతుంది.

**ములుగు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) వి. రామస్వామి**



## పాక్ నేతల కవ్వింపు చర్యలు.. తీవ్రంగా హెచ్చరించిన భారత్

### పాక్ నేతల వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి జైశ్వాల్ ఆగ్రహం

### పదేపదే నిర్లక్ష్యపూరిత, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని వ్యాఖ్య

### సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి భారత వ్యతిరేక గళాన్ని వినిపిస్తున్నారని విమర్శ

పాకిస్థాన్ నాయకుల పదేపదే నిర్లక్ష్యపూరిత, యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నట్లు తమ ద ృష్టికి వచ్చిందని, ఆ దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని భారత్ హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ ప్రకటన విడుదల చేశారు. సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వారు భారత వ్యతిరేక గళాన్ని వినిపిస్తున్నారని ఆయన అన్నారు. పాకిస్థాన్ నాయకులు తమ మాటలను అదుపులో ఉంచుకోవడం మంచిదని హితవు పలికారు. అమెరికా, భారత్ సంబంధాలపై కూడా ఆయన స్పందించారు. ఈ రెండు దేశాల భాగస్వామ్యం అనేక సవాళ్లు, మార్పులను తట్టుకొని నిలబడిందని జైశ్వాల్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం కీలకమైనదని ఆయన తెలిపారు. ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలతో కూడిన సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఇరుదేశాలు పంచుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాల ఆధారంగా ఇది మరింత ముందుకు సాగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## టాలీవుడ్‌పై అల్లు అరవింద్ సంచలన వ్యాఖ్యలు

జాతీయ అవార్డులకు ఎంపికైన వారిని సత్కరించకపోవడంపై ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. 'సైమా' (సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) బ ృందం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎవరి కుంపటి వారిదేనని వ్యాఖ్యానించారు. జాతీయ పురస్కారాల్లో తెలుగు సినిమాకు ఏడు అవార్డులు వచ్చాయని, 'సైమా' స్పందించి అవార్డు విజేతలను సత్కరించడం అభినందనీయమని అన్నారు. జాతీయ అవార్డులు వచ్చినా మన సినిమా పరిశ్రమ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ అవార్డులను ఒక పండుగగా జరుపుకోవాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దుబాయ్ వేదికగా సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 'సైమా' వేడుక జరగనుంది.

## ప్రతి నీటి బొట్టునూ సంరక్షించాలి

### నీటి వనరులతో భూగర్భజలాలు పెరుగుతాయి

### జల నిర్వహణపై జిల్లాలవారీగా రేటింగ్ ఇస్తాం: సీఎం



ప్రతి నీటి బొట్టునూ సంరక్షించాలని, నీటి వనరుల సంరక్షణతోనే భూగరోజల మట్టాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నీటి సంరక్షణలో సాగునీటి సంఘాల భాగస్వామ్యం ఉండాలని స్పష్టం చేశారు. సాగునీటి శాఖలో ఇంజనీరింగ్ వ్యవస్థను పటిష'పరుస్తామని ప్రకటించారు. నీటిని ఒడిసి పట్టి ప్రాజెక్టులు నింపాలని అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయం నుంచి సాగునీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం వీడియో కానారేన్సు నిర్వహించారు. పాలకొల్లు నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు వర్చువల్‌గా పాల్గొన్నారు. సమర్థ నీటి నిర్వహణతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగామని సీఎం పేర్కొన్నారు. ఈ సందరరేగా జల వనరుల శాఖను అభినందించారు. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా 82.29 శాతం మేర నింపుకోగలిగామని సీఎం సంత ృప్తి వ్యక్తం చేశారు. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై ద ృష్టి సారించి పూర్తి చేయాలని జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్‌ను ఆదేశించారు. సాగునీటి కాలువలను సంరక్షించుకోవాలని సూచించారు. ఇందుకోసమే సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్యపై ద ృష్టి సారించామని సీఎం వెల్లడించారు.

**చిన్న తరహా చెరువుల ద్వారా నీటి నిల్వ** ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. రాష్ట్రంలో 17శాతం వర్షపాతం లోటు ఉందని చంద్రబాబు చెప్పారు. ఈ పరిస్థితుల్లో నీటిని సంరక్షించుకోవడంపై ద ృష్టి సారించాలన్నారు. మొత్తంగా 38 చిన్నతరహా చెరువుల ద్వారా భారీగా నీటి నిల్వలను పెంచుకోవచ్చని సీఎం చెప్పారు. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్ ఇస్తామని ప్రకటించారు. సాగునీటి యాజమాన్య సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా క్యాచ్‌మెంట్ ఏరియాల్లోనూ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. రానున్న 16 రోజుల్లోగా చెరువులు, కాలువలు, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. భూగరజేలాల పెంపుతో అదుతే ఫలితాలు వస్తాయని, భూగరాన్నే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నా రు. రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల్లో బోరుబావుల మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారని అన్నారు. వర్షాకాలం తర్వాత కూడా 8 మీటర్లకు తగ్గకుండా భూగరజేలాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## జగన్ కోటపై టీడీపీ జెండా

జడ్పీటీసీ ఉప ఎన్నికలు జరిగిన పులివెందుల, ఒంటిమిట్టలో వైసీపీకి ఓటరు దిమ్మతిరిగే తీర్పునిచ్చాడు. జగన్ అడ్డా పులివెందులలో వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదు. ఒంటిమిట్టలో ఘోర ఓటమిని ఆ పార్టీ మూటగట్టుకుంది. ఈ రెండు చోట్లా తెలుగుదేశం జెండా రెపరెపలాడింది. సొంత జిల్లాలోనే వైఎస్ జగన్‌కు ఈ ఫలితాలు షాక్ ఇచ్చాయి. గురువారం జరిగిన బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో తొలినుంచీ టీడీపీ దూసుకెళ్లింది. ప్రతి రౌండ్‌లో దూకుడు ప్రదర్శించింది. ఎమ్మెల్యే జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైసీపీని చిత్తు చేసింది. వైసీపీ అభ్యర్థి తుమ్మల హేమంత్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,033 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఈ జడ్పీటీసీ పరిధిలో మొత్తం 10,601 ఓట్లు ఉండగా, 7,794 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో లతారెడ్డికి 6,716 ఓట్లు పోల్ అయ్యాయి. వైసీపీ అభ్యర్థి తుమ్మల హేమంత్‌రెడ్డికి 683 ఓట్లు వచ్చాయి. 145 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. నోటాకు 11 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థులు మొయిళ్ల శివకల్యాణ్‌రెడ్డికి 101, సురేశ్‌కుమార్‌రెడ్డికి 4, తుమ్మలూరు అనిల్‌కుమార్‌రెడ్డికి 1, భూమిరెడ్డి రవీంద్రరెడ్డికి 14, గజేంద్రనాథరెడ్డికి 79, భరత్‌రెడ్డికి 35, వెంగల్‌రెడ్డికి 3, సునీల్‌యాదవ్‌కు 2 ఓట్లు వచ్చాయి. శివారెడ్డి అనే అభ్యర్థికి ఒక్క ఓటుకూడా రాలేదు.

# నంద్యాల కేంద్రంగా ప్రజాప్రతినిధుల నకిలీ లెటర్లతో మోసం.



## పోలీసుల అదుపులో నకిలీ లెటర్లు తయారు చేసిన వ్యక్తి. విచారణ జరుగుతుందన్న నంద్యాల వన్ టౌన్ పోలీసులు

**పల్లె వెలుగు ఆగస్టు 14 వెలుగోడు:** మోసానికి కాదేది అనర్హం అన్నట్లు నంద్యాల కేంద్రంగా ఏకంగా టి టి డి దర్శనం కోసం నకిలీ లెటర్ తయారు చేసి వేల రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్న వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నారని, భాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని నంద్యాల వన్ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల వన్ టౌన్ పరిధిలోని బైర్ మల్ వీధిలో అద్దెకు నివాసం ఉంటున్న ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అధికారిక లెటర్లను పోలీ ఉండేలా నకిలీ లెటర్లు తయారు చేస్తూ, ఏకంగా ప్రజా ప్రతినిధుల సంతకాలు కూడా పోర్జరీ చేసి వాటిని ఉద్యోగ బదిలీలకు, కొత్త ఉద్యోగాలకు, ఏకంగా తిరుమల దర్శనం కోసం తయారు చేసి వేలాది రూపాయలు నకిలీ లెటర్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు భాధితులు గురువారం నంద్యాల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మోసం నంద్యాల ఎంపీ లెటర్, సంతకంను పోర్జరీ చేసి తిరుమల శ్రీ వెంకటేశ్వర్లస్వామి దర్శనం కోసం వెళ్లిన బాధితులకు బుధవారం (13-08-2025)వ తేదీన తిరుమల టి టి డి జే ఈ ఓ కార్యాలయంలో వద్ద బయటపడింది. ఇది ఎంపీ లెటర్ కాదు, నకిలీ లెటర్ అని దర్శనం లేదని చెప్పడంతో మోసం బయట పడింది. వెలుగోడు మండలం గుంతకంధాల గ్రామానికి చెందిన ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల పట్టణంలోని బైర్మల్ వీధిలో అద్దెకు ఉంటూ ఈ మోసానికి పాల్పడినట్లు భాధితులు నెల్లూరు జిల్లా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులే మోసం చేసిన వ్యక్తి వెంకటేశ్వర్లు ను నంద్యాల వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణ లో వెంకటేశ్వర్లు నుంచి అనేక కొత్త కొత్త మోసాలు కూడా రాబట్టినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు ఫోన్ డేటా ఆధారంగా బైర్మల్ వీధిలోని ఆయన అద్దెకు ఉంటున్న రూములో , ఆయన సొంత గ్రామం గుంతకంధాలలో కూడా పోలీసులు సోదాలు చేశారు. ఈ





సోదాల్లో వెంకటేశ్వర్లు మోసాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేరుతో కొందరికి ఉద్యోగాలకు నకిలీ మంత్రి లెటర్లు కూడా తయారు చేసినట్లు, మట్కా నెంబర్లు, ప్రజా ప్రతినిధుల పోర్జరీ సంతకాలు కొన్ని లెటర్లు గుర్తించినట్లు తెలుస్తోంది. పట్టణం లోని సౌజన్య కాంప్లెక్స్ లోని మీ సేవా కేంద్రంలో వెంకటేశ్వర్లు నకిలీ ప్రజా ప్రతినిధుల లెటర్లు ప్రింట్ తీసినట్లు విచారణలో తెలుస్తోంది. విచారణ జరుగుతుంది. వన్ టౌన్ సి ఐ సుధాకర్ రెడ్డి. బాధితుల ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లు పై విచారణ చేస్తున్నాం. అన్ని విచారణ చేసి తెలుపుతాం. యువత చెడు మార్గంలో నడువవద్దు. నరహరి విశ్వనాథ్ రెడ్డి. నంద్యాల ఎంపీ లెటర్, ఆమె సంతకం పోర్జరీ చేసి మోసానికి పాల్పడ్డ ఈ. వెంకటేశ్వర్లు పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, బుధవారం టి టి డి జే ఈ ఓ కార్యాలయం వద్ద నెల్లూరు జిల్లా కు చెందిన చంద్రకళ అను మహిళ కుటుంబం దర్శనం కోసం వెళ్లగా ఈ మోసం బయట పడిందని, యువత చెడు మార్గంలో వెళ్ళవద్దని, భాదితులకు పోలీసులు న్యాయం చేస్తారన్నా నమ్మకం ఉందని టీడీపీ నాయకులు, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి గురువారం చెప్పారు.

# ప్రమాదాలు జరుగుతున్నా స్పందించరా!



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 14:** బండి ఆత్మకూరు లోని కుందూ నదిపై ఉన్న వంతెన వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం కుందూ నదిపై ఉన్న వంతెనను పరిశీలించిన తర్వాత ఎంఎస్పి నాయకులు మాట్లాడుతూ విడిచి పై ఇరువైపులా భద్రత కోసం రక్షణ గోడను నిర్మించాలని గతంలో అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇటీవల కాలంలోనే ఇద్దరు వ్యక్తురు వంతెన పైనుండి పడి పోయి మ ృతి చెందడం జరిగిందని అన్నారు. ఎందుకు వంతెనకు ఇరువైపులా రక్షణ గోడ లేకపోవడమే కారణమని అన్నారు. ఇక మీదట ప్రాణాపాయ పరిస్థితులు లేకుండా వెంటనే చర్యలు తీసుకొని రక్షణ కూడా నిర్మించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకటసుబ్బన్న మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు శివకుమార్, మండల అధ్యక్షుడు చిన్న సుబ్బరాయుడు, ఉపాధ్యక్షులు నాగన్న, పాలుట్ల సురేష్,పాలుట్ల తిరుపతి,మద్దయ్య, మైనార్టీ నాయకులు ఖాజా మోహిద్దీన్,చికెన్ బాషా, బాలస్వామి, మద్దిలేటి,నాగేశ్వరరావు, నందయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ఫలితంతోనైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలి.. ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ సొంత ఇలాక పులివెందులలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి భారీ విజయం సాధించడం పై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు... జెడ్పీటీసీ ఉప ఎన్నిక ఫలితాల పై ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు... అరాచకానికి , ప్రజాస్వామ్యానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు..వై నాట్ 175 అంటూ విర్ర వీగిన జగన్ , తన సొంత నియోజకవర్గంలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలో కనీసం డిపాజిట్ ని కూడా దక్కించుకోలేకపోయాడని ఎద్దేవా చేశారు... ఈ ఫలితంతోనైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు...కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పే ఈ విజయమన్న ఎంపీ నాగరాజు, మారెడ్డి లతారెడ్డి విజయంతో జగన్ కోటకు బీటలు వారాయని తెలిపారు..

# 'డాగ్ షెల్టర్' ఏర్పాటుకు స్థల పరిశీలన




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం 'డాగ్ షెడ్' ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన డాగ్ షెల్టర్ ఏర్పాటుకు బస్తిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జననివాస ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఉండకూడదనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ద ృష్టి ఉంచుకుని, నగర శివార్లలో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.


# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన వై.విజయశాంతి..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా గడివేముల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా యానం విజయశాంతి మేడం గురువారం నూతన బాధ్యతలు చేపట్టారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ శాఖ నిర్వహించిన బదిలీలలో కర్నూలు జిల్లా గూడూరు ఆంధ్ర ప్రగతి బ్యాంక్ శాఖ మేనేజర్గా పనిచేస్తున్న విజయశాంతి గడివేముల శాఖకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ విజయశాంతి మేడం మాట్లాడుతూ బ్యాంక్ పరిధిలోని గ్రామాలలో పేద, బడుగు, మధ్యతరగతికి చెందిన ప్రజలు గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులుగా ఉన్నారని, రైతులకు, డ్వాక్రా సంఘాల మహిళలకు, చిరు వ్యాపారులకు ఖాతాలకు సంబంధించిన లావాదేవీలను అభివ ృద్ధి బాటలో తీసుకెళ్లినందుకు క ృషి చేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను ప్రజలకు తెలియజేసి, ఈ పథకాలలో ప్రజలు నమోదు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ ప్రేమ్ సాగర్, ఆఫీసర్ శివాని మేడం, నీలిమ మేడం, దేవిక మేడం, గోల్డ్ అప్రైజర్ మహబూబ్ బాషా, మెసెంజర్ తెలుగు శ్రీనివాసులు, బిజినెస్ కరస్పాండెంట్స్ కే. రాజేష్ బాబు,వై మద్దిలేటి,మహమ్మద్ రఫీ వెంకటరమణ,సతీష్, శ్రీకాంత్, కిషోర్ కుమార్,పాల్గొన్నారు.

# రావి ఆకుపై భారతదేశ పటంలో త్రివర్ణ పతాకం



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 14** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని పట్టణంలోని కార్వన్ పేట లో నివాసం ఉంటున్న చెన్నప్ప పార్వతీల మూడవ కుమారుడు నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి డి విభాగం లో చదువుతున్న విద్యార్థి జి. భరత్ కుమార్ రావి ఆకుపై భారత దేశ చిత్ర పటం అందులో మన జాతీయ జెండా ఆక ృతిని తయారుచేసి అబ్బురపరిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి భరత్ కుమార్ ను మరియు విద్యార్థిని ప్రోత్సహించిన డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్. కీర ను ప్రత్యేకంగా అభినందించారు.

# బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు... దర్శన్, పవిత్ర గౌడ మళ్లీ అరెస్ట్

అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్ర గౌడలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో వారికి గతంలో మంజూరైన బెయిల్‌ను సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేయడంతో, బెంగళూరు పోలీసులు వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామం కన్నడ చిత్ర పరిశ్రమలో మరోసారి కలకలం రేపింది.

సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధిలోనే పోలీసులు రంగంలోకి దిగారు. మొదట పవిత్రా గౌడను ఆమె నివాసంలో అరెస్ట్ చేయగా, అనంతరం హొసకెరెహళ్లిలోని భార్య ఇంట్లో ఉన్న దర్శన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మీడియా కంటపడకుండా ఉండేందుకు దర్శన్ వెనుక గేటు నుంచి ఇంట్లోకి వెళ్లినట్లు తెలిసింది.

# ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం







## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గత 77 ఏళ్లుగా రోడ్డు లేని 14 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న సంబంధిత గ్రామాల ప్రజలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ... ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..జిల్లాలో గత 77 సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేని 14 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రివర్యులకు, గౌ.ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి గురువారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంబంధిత గ్రామాల ప్రజలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్లు క ృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించాలన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రూ.120 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, కాలువలు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు.. ఈ నేపథ్యంలో జిల్లాలో రోడ్డు లేని గ్రామాలు ఎన్ని ఉన్నాయి అని సర్వే నిర్వహించామని కలెక్టర్ తెలిపారు..గత 77 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 27 ఉన్నట్లు సర్వే లో తేలిందన్నారు..అదే విధంగా ఎంపీ, ఎమ్మెల్యే లు కూడా ఈ అంశాన్ని తన ద ృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.. ఇందులో 14 గ్రామాలకు మొదటి విడతలో రోడ్లు వేశామన్నారు. ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల, ఆస్పరి మండలం చెన్నంపల్లి, అట్టేకల్, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు, కర్నూలు మండలం బావాపురం, కోడుమూరు మండలం బైనాదొడ్డి, పత్తికొండ మండలం కురువులదొడ్డి, దేవకుంట, తుగ్గలి మండలం హుస్సేనాపురం, గూడూరు మండలం పొన్నెకల్, వెల్దుర్తి మండలం చిన్నకొలుములపల్లి, హొళగుంద మండలం హెన్నూర్ కొట్టాల, నెరణికి, కడ్లమాగి గ్రామాల్లో రూ.18 కోట్లతో 20 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 10 గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పనులు పూర్తయిందని, మిగిలిన 4 గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. మిగిలిన 13 గ్రామాల్లో కూడా ఫేజ్ 2 కింద రోడ్ల నిర్మాణం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించినందుకు ముఖ్యమంత్రి వర్యులకు, ఉప ముఖ్యమంత్రి వర్యులకు మనమందరం క ృతజ్ఞత తెలియచేయాలన్నారు.... గత ఏడాది పల్లె పండుగ కార్యక్రమంలో 100 శాతం రోడ్ల పనులు పూర్తి చేసి కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఈ ఏడాది 8 వేల 500 ఫాం పాండ్ లను నిర్మిస్తున్నామని, రైతులు తమ పొలాల్లో 3 లేదా 5 సెంట్లలో ఫామ్ పాండ్ లు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..వీటి ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని, పంటలు సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు.

అదే విధంగా మూగ జీవాల కొరకు 400 నీటి తొట్టెలను కూడా ఏర్పాటు చేశామని, పశువుల కొరకు గోకులం లను కూడా నిర్మించడం జరిగిందని, వీటన్నిటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.. ఇవి కాకుండా మిషన్ పాట్ హోల్ పథకం కింద ఆర్ అండ్ బి శాఖ ద్వారా ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను పూడ్చి వేయడం జరిగిందన్నారు..ఇంకా మిగిలిన రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 14 గ్రామాల నుండి హాజరైన ప్రజలలో కొంతమంది ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద లేని రోడ్లు, బోర్ వెల్స్, శ్మశాన వాటికలు లాంటివి ఏర్పాటు చేయాలని తన ద ృష్టికి తీసుకొని రావడం జరిగిందని, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు కూడ తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

**క ృతజ్ఞత లు తెలిపిన 14 గ్రామాల ప్రజలు** ఎన్నో ఏళు ్లగా రోడ్డు సౌకర్యం లేని తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి సంబంధిత గ్రామాల ప్రజలు క ృతజ్ఞతలు తెలిపారు.గూడూరు మండలం పొన్నెకల్ గ్రామస్థుడు జ్ఞాన దేవర రెడ్డి, కోడుమూరు మండలం బైనాదొడ్డి గ్రామస్థుడు రవి, హొళగుంద మండలం హెన్నూర్ కొట్టాల గ్రామస్తులైన ప్రసాద్, రాజా, కర్నూలు మండలం బావాపురం గ్రామస్తులైన కన్నయ్య, డానియల్ లు, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు గ్రామస్థుడు శ్రీనివాసులు, పత్తికొండ మండలం కురువులదొడ్డి గ్రామస్థుడు రవి కుమార్, పత్తికొండ మండలం దేవకుంట గ్రామస్థుడు రంగస్వామి, తుగ్గలి మండలం హుస్సేనాపురం గ్రామస్థుడు సుల్తాన్ లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వారి గ్రామాలకు రోడ్డు లేదని, తాము చదువుకునే రోజులలో సైకిల్ లో వెళ్లాల్సి వచ్చేదని, రోడ్లు సరిగా లేవని ఆటోలు కూడా వచ్చేవి కాదని, గర్భవతులను, ఆరోగ్యం సరిగా లేని వాళ్ళను ఆస్పత్రికి తీసుకెళ్లడం చాలా కష్టంగా ఉండేదని, రైతులు పండించిన పంటను మార్కెట్ యార్డులు, ఇతర ప్రదేశాలకు తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడే వాళ్ళం అని తెలిపారు. ఇక పై ఇలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని, రోడ్డు సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులకు, ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా కలెక్టర్ కి క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని గ్రామాల ప్రజలు కొనియాడారు..

అనంతరం 14 గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ని ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకటరమణయ్య, ఇంచార్జి పంచాయతీ రాజ్ ఎస్ మాదన్న, రిటైర్డ్ పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డి ఈ శ్రీనివాసులు, ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు..

# తాగునీరు, సాగునీరు అందించేందుకు నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నాం



## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో ప్రజలు త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. గురువారం మినీ కానారేన్స్ హాల్ లో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం (%===%) పథకం అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి అమలు మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (ఆర్ ఆర్ ఆర్) నిధుల తో నీటి వనరుల మరమ్మత్తు, పునరుద్ధరణ మరియు పునర్ నిర్మాణం (%===%) పథకం కింద చెరువులు, జలాశయాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి వనరులకు మరమ్మత్తులు పునర్నిర్మాణం మరియు పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు..ఇందుకు సంబంధించి జిల్లాలో మరమ్మతులు అవసరమైన నీటి వనరులు గుర్తించాలని జలవనరుల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.. ఆ మేరకు జిల్లాలో రూ.167 కోట్ల అంచనా వ్యయంతో 137 పనులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ నివేదికను జిల్లా కమిటీ ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం జరుగుతోందని కమిటీ చైర్మన్,జిల్లా కలెక్టర్ తెలిపారు

సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకటరమణయ్య, ఈ ఈ వెంకట రాముడు, ఈ ఈ వెంకట రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ క ృష?, ఆర్డబ్ల్యూఎస్ మరియు ఇరిగేషన్ డిఈ లు తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటికి కనికరించిన మున్సిపల్ అధికారులు

**ఎమ్మెల్యే ఆదేశాలతో క్లీనింగ్ పనులు చేపట్టిన అధికారులు.**
**ఎమ్మెల్యే పార్థసారథి కృతజ్ఞతలు.**
**కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 14 గత వారము రోజులుగా ఆదోని పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరదలు రావడము కారణముగా మా వార్డు పరిధిలోని పంజరాపోల్ కాలనీ మొత్తం నాలుగు అడుగుల నీరు ఇళ్ళలోకి వచ్చిందని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు.వార్డులో పర్యటించిన లలితమ్మ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం అర్ధరాత్రి వచ్చిన వర్షము వచ్చి తిండిగింజలు, బట్టలు తడిసిపోయి చాలా ఇబ్బందులు పడ్డారని కౌన్సిలర్ లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.వరదల వలన మా వార్డు ప్రజలు విపరీతమైన కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని వరదలు రావడానికి కారణమైన అవుదూడ వెంబడి విపరీతమైన చెత్తాచెదారంతో నిండిపోవడవలన వరదనీరు కాలనీలోకి వస్తుందని,అవుదూడ వంక వెంటనే శుభ్రం చేస్తే గాని మా ప్రజలకు రక్షణ ఉండదని ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి కౌన్సిలర్ లలితమ్మ చెప్పే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడముతో స్పందించిన అధికారులు ఈరోజు ఇటాచీ మిషన్,జెసిబి ఏర్పాటు చేసి వంకను శుభ్రం చేస్తున్నారని లలితమ్మ సంతోషం వ్యక్తం చేశారు.సమస్యను చెప్పగానే పరిస్కరించిన ఎమ్మెల్యే పార్థసారథి మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని లలితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధన్ శర్మ,దీపమ్మ,ఏసోబు, రాముడు, శంకర్ మొదలైన వారు పాల్గొన్నారు.




# ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా ఉంచవద్దు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగర పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను యజమానులు అపరిశుభ్రంగా ఉంచరాదని, తక్షణమే పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు, పశు వులకు నిలయం మారుతున్నాయన్నారు. దోమలు వృద్ధి చెంది నివాసాల్లోకి ప్రవేశిస్తున్నాయని, క్రిమికీటకాలు, పాములు సంచరంచే అవకాశం ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థల యజమానులకు ఇప్పటికే నోటీసులు జారీ చేస్తున్నామని, తదనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నోటీసులు అందేంత వరకు ఉండకుండా యజమానులు వెంటనే తమ ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# ఫిరోజ్ ను కలిసిన మార్కెట్ వ్యాపారస్తుల నూతన కమిటీ సభ్యులు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణం గాంధీ చౌక్ లోగల కూరగాయల మార్కెట్ వ్యాపారాస్తుల నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందఠరేగా ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల కూరగాయల మార్కెట్ అభివృద్ధి కొరకు తన సంపూర? సహాయ సహకారాలు ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని ప్రభుత్వానికి విన్నవిస్తూ విన్నూత్న రీతిలో రండి. టీ తాగుతూ మాట్లాడుకుందాం.



**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప.**

పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ నూతనంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనది అని, ఈరోజు రోడ్లు మరియు భవనాల శాఖ కార్యాలయంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప నిర్వహించారు. ఈ సందఠరేగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశ ద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ని అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 35 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని నాగేంద్రప్ప పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తమ సంఘం దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చారు.

ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళు తున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, కార్య నిర్వహణ కార్యదర్శి శేఖర్, సంఘం సిటీ అధ్యక్షులు సత్యం, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ , ఇతర ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్జీఎంలో ఘనంగా అలుమ్ని 2కే 25 సదస్సు



పాణ్యం, ఆగస్టు 14, పల్లె వెలుగు రాజీవ్ గాంధీ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ లో గురువారం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "అలుమ్నీ 2కే 25 సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా రాఘవేంద్ర బాధ్యతలు నిర్వర్తించగా, విభాగాధిపతి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.కళాశాల డైరెక్టర్ డి.వి.అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై పూర్వ విద్యార్థులను సత్కరించారు.పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని, ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ప్రసంగాలు చేశారు.పరిశ్రమలో తమ విజయాలపై, సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఉన్న అవకాశాలపై, మరియు కొత్త తరం విద్యార్థులకు మార్గదర్శకత ఇవ్వడానికి తమ కృత నిశ్చయాన్ని తెలియజేశారు. ఈ వేడుకలో అధ్యాపకులు,ప్రస్తుత విద్యార్థులు, మరియు అనేక మంది పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# పులివెందుల వైస్సార్ కోటను బద్దలు కొట్టిన తెలుగుదేశం.

**ప్రజలకు చేసిన అభివృద్ధి తెలుగుదేశం పార్టీని గెలిపించింది.**
**పులివెందుల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం పట్ల నిబద్ధత కలిగిన తెలుగుదేశం పార్టీపై విశ్వాసం ఉంచారు.**
**టీడీపీ రాష్ట్ర బీసీసీల్ ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ గోపాల్.**



ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 14 సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పేదల సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగావకాశాల సృష్టి వలనే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చేశాయని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డెమన్ గోపాల్ అన్నారు. పులివెందుల ప్రజలు జగన్ పై వ్యతిరేకతతో ఉన్నారు అందుకే వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయాడు.జగన్ అడ్డాలో టీడీపీ అందరి అంచనాలకు మించిన ఆధిక్యతతో ఘన విజయాన్ని సాధించింది.జగన్ వైసీపీ జెండా పీకేయడం ఖాయం. జగన్ అరాచక, నిరంకుశ, అవినీతి పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు 6,735 ఓట్లు సాధించిన మారెడ్డి లతారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తమ ప్రధాన లక్ష్యమని, రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తామని స్పష్టం చేసిన వడ్డెమన్ గోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

# హర్ ఘర్ తిరంగా



హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 14 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు హొళగుందలో గురువారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల నుండి బస్టాండ్ కూడలి వరకు జాతీయ జెండాలు, భారీ జాతీయ పతాకంతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ రజక సంఘం చైర్మన్ సావిత్రి పాల్గొన్నారు. కళాశాల పాఠశాల విద్యార్థులు దాదాపుగా 600 మంది పిల్లలు ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సుధా, టిడిపి మండల అధ్యక్షుడు వీరన్న గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ చిదానందప్ప, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కార్యదర్శి మహేష్, కూటమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాలలో బండ పరుపు పగుళ్లు (ఫ్లోరింగ్) భయపెడుతున్నవిషపురుగులు



దొర్నిపాడు ఆగస్టు 14 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఒకటి నుండి ఐదు సంవత్సరముల చిన్నారులకు పౌష్టికాహారం తో పాటు ఆటపాటలతో ఉత్తమ విద్యను అందించేందుకు ప్రతి గ్రామంలో ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది, అందులో భాగంగానే దొర్నిపాడు మండలంలోని ఇందిరా నగర్ తో పాటు మరికొన్ని గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ భవనం గదులలో వేసిన బండ పరుపు సరిగ్గా లేకపగుళ్లు ఇవ్వడంతో విషపు పురుగులు సంచరించే ప్రమాదం ఉంది,చిన్నారులను బడులకు పంపాలంటే తల్లిదండ్రులు ఏమి అవుతుందో నని భయాందోళనచెందుతూ పంపిస్తున్నారు, చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ల యందు అన్ని వసతులతోపాటు పిల్లలకు పౌష్టికాహారము, పాలు గుడ్లు ,అన్నము, ఆటపాటలు చదువు అన్ని బాగానే ఉన్నాయి కానీ గదులలో వేసిన బండ పరుపులు పగుళ్లుఇవ్వడంతో విషపు పురుగులుచేరి చిన్నారుల నుప్రమాదానికిగురి చేస్తాయని ఆందోళన చెందుతున్నామన్నారు సంబంధిత అధికారులు స్పందించి గదులలో బండ పరుపు(ఫ్లోరింగ్ )సరిచేయాలని వారు కోరారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ మండలంలో 25 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని అందులో 13 శాశ్వత భవనాలు ఏడు బాడుగ భవనాలు ఐదు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు, ఇందులో ఇందిరా నగర్ సెంటర్ తో పాటు మరికొన్ని భవనాల గదులలో ఫ్లోరింగ్ సరిగాలేద నే విషయం అధికారుల దృష్టికి తెలపడం జరిగిందన్నారు ఇందిరానగర్ సెంటర్ నందు రెండుసార్లు సరిచేసిన భూమి మెత్తగా ఉండడంతో తగ్గిపోతుందన్నారు, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆమె అన్నారు, వెంటనే ఈ పనులు చేసేందుకు కృషి చేస్తామన్నారు

# దళిత కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

**-కెవిపిఎస్ నాయకులు**

ఆదోని అర్బన్ పల్లె వెలుగు.... ఆదోనిమండలం పరిధిలో సంతేకూడ్లూర్ గ్రామములో కెవిపిఎస్ గ్రామ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్ధప్ప అధ్యక్షతన జరిగిన సమావేశం ఉద్దేశించి కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.తిక్కప్ప, మండల ఉపాధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ దళిత కాలనీలో కమ్యూనిటి హాల్ లేక దళితులు ఏదైనా కార్యక్రమం చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి దళిత కాలనీలలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అదేవిధంగా చిన్న హరివనం దగ్గర నిర్మించిన చెరువు నుండి సంతేకూడ్లూర్ గ్రామానికి తాగునీరు పైపులైను వెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం కెవిపిఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నుకోవడం. అధ్యక్షుడిగా రాము, కార్యదర్శిగా శివప్ప, ఉపాధ్యక్షులుగా కోసిగి ఈరన్న,భీమేష్, రాజుకుమార్, సిద్ధప్ప,అమరష్, జీవరత్నం, సహాయ కార్యదర్శిలు రాధాకృష?, వీరేష్, రఘు, ఈరన్న,నాగేంద్ర,ఉరుకుందు21మందినిఏకగ్రీవంగాకమిటీసభ్యులకుఎన్నుకోవడం జరిగింది.



# కోడి గుడ్డు పై 150 మంది స్వాతంత్ర సమర యోధుల సూక్ష్మ చిత్రాలు



నంద్యాల . ఆగస్ట్ 14 . (పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని వినూత్నంగా ఓకే కోడి గుడ్డు చుట్టూ 150 మంది స్వాతంత్ర సమర యోధుల సూక్ష్మ చిత్రాలను వాటర్ కలర్ తో మైక్రో బ్రష్ ద్వారా 3 గంటల సమయంలో వేసి స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుంటూ చిత్రాలు వేసి ఆ మహనీయులకు చిత్ర నివాళులు అర్పిచానని అన్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొంది స్వతంత్ర దేశంగా అవతరించిది. ఇది మన జాతీయ పండుగ. కుల, మత, జాతి అనే భేదాలు లేకుండా అందరం కలిసి స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటాము. ఎందరో వీరుల త్యాగ ఫలం. నేటి స్వాతంత్ర ఫలం. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను, సమర యోధులను తలచుకొని మన జాతీయ జెండాను ఎగరవేయాలి. నేను వేసిన ఈ చిత్రం లో భరత మాత ఆశీస్సులు అందజేస్తున్నట్లు, 150 స్వాతంత్ర సమర యోధుల పొట్రాయిట్ సూక్ష్మ చిత్రాలను వేశారు. ఇందులో గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోష్, అల్లూరి సీతా రామరాజు, భగత్ షింగ్, రవీంద్ర నాథ్ ఠాగూర్, రాజా రామ్ మోహన్ రాయ్, చంద్ర శేఖర్ ఆజాద్, బాల గంగాధర్ తిలక్, ఝాన్సీ లక్ష్మీ భాయ్, సరోజినీ నాయుడు, వీర సావర్కర్, తాంతీయ తోపే, సర్వేపల్లి రాధ కృషన్ ఇలా ఎంతో మంది మహనీయుల చిత్రాలతో పాటు ఇంకా వెలుగులోకి రాని సమర యోధుల చిత్రాలను కూడా చిత్రం లో చూపించారు.ఈ చిత్రం అందరిని ఆకట్టుకుంటుంది.

# మసీదులో దహనంపై వెంటనే చర్యలు తీసుకోవాలి ముస్లిం ఫెడరేషన్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ప్రకాశం జిల్లా త్రిపురంతకం మండలం దూపాడు గ్రామంలో మొన్న రాత్రి తాళం వేసి ఉన్న మసీదులోకి చొరబడి జానిమాజ్లు ఇతర సామాగ్రి దహనం చేయడం దుర్మార్గమని ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముస్లిం ఫెడరేషన్ నాయకులు సుహైల్ రానా మహబూబ్ బాషా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకు కొన్ని అసాంఘిక శక్తులు ప్రయత్నిస్తున్నాయి అని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మైనారిటీ మంత్రి ఎన్.ఎమ్.డి ఫరూక్ వెంటనే స్పందించి జరిగిన సంఘటనపై విచారణ కమిటీ నియమించాలని మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మరమ్మత్తులు చేసి వెంటనే మసీదుకు పూర్వవైభవం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక అధ్యక్షులు పుణ జుబేర్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లా ఖాజా హుస్సేన్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# జోరువానతో ..ప్రజల భేజారు.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలో మంగళవారం రాత్రి నుంచి గురువారం వరకు జోరుగావాన కురిసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తుడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షం దంచి కొట్టడంతో లోతట్టు ప్రాంతాలు, కాలనీలు నీటిమయం అయ్యాయి. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాల్లోకి నీరు చేరుతుండటంతో అరటితోటలు, పసుపు,వరి, మొక్క జొన్న, వేసుకున్న రైతులు అవస్థలు పడుతున్నారు. పంటను బ్రతికించేందుకు వారు పడే అవస్థలు వరా? తీతం. గత వారం రోజుల కురుస్తున్న వర్షాలకు పంటలకు తేగుళ్ళ సోకుతూ ఉండడంతో నివారించేందుకు రైతులకు అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## తిరుపాడు గ్రామంలో పంచాయతీ సెక్రెటరి ఆధ్వర్యంలో స్కూల్ వద్ద పనులు..





గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం పరిధిలోగల తిరుపాడు గ్రామంలో 15 ఆగస్టు ను పురస్కరించుకొని పంచాయతీ సెక్రటరీ తులసి ఆధ్వర్యంలో పాఠశాల ఇసుక మట్టి చెట్లు చెదారం వంటివి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూలు దగ్గర పనులు చేయించటం జరిగింది. పాఠశాల వద్ద జరిగే కార్యక్రమానికి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా స్కూల్ ఆవరణలో వర్షం వల్ల ఏర్పడిన బురదను పంచాయతీ సెక్రెటరీ స్వయంగా ఉంది క్లియర్ చేయించటం జరిగింది. స్కూల్ ఆవరణ చుట్టూ శుభ్రం చేయించడంతో చుట్టుపక్కల ఉన్న కుటుంబ పలు ఆమెకు అభినందనలు తెలియజేశారు..

# నేడు కామేశ్వరీ అమ్మవారికి నెమలి పింఛాల అలంకరణ

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ కామేశ్వరి అమ్మవారికి నెమలి పింఛాలతో అలంకరణ చేస్తున్నట్లు ఆలయ అధికారులు గురువారం తెలిపారు. ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగవ శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అలంకారంలో భాగంగా, అమ్మవారిని ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది దాదాపు 1500 నెమలి పింఛాలతో ప్రత్యేక మాలలు, భక్తులకు దర్శనమిచ్చేలా అలంకారాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులతో సమీక్షించిన మంత్రి టి.జి భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్, డీఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సీఐతో పాటు నగరంలోని పోలీస్ స్టేషన్ల సీఐలతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నగరం విస్తరించి రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఓల్డ్ టౌన్‌తో పాటు సిటీలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. దీన్ని పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఓల్డ్ సిటీలో వన్‌వే పెట్టడంతో పాటు వన్ సైడ్ పార్కింగ్ పెట్టాలని చెప్పారు. ఆటోల లైన్ సపరేట్‌గా పెట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన మార్కింగ్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక ప్రధాన రోడ్లలో తోపుడుబండ్ల వల్ల ట్రాఫికు ఇబ్బంది కలగకుండా వారికి కేటాయించిన ప్రాంతాల్లోనే అమ్ముకునేలా మున్సిపల్, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. నగరంలోని రెడ్‌జోన్ లిస్టును పోలీస్ శాఖకు అందించి ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు చెప్పారు ఆర్టీసీ బస్సులను సిటీలో నుండి కాకుండా సిటీ బయట వెళ్లేందుకు ప్రణాళిక తయారుచేయాలని ఆర్టీసీ ఆర్.యం శ్రీనివాసులుకు చెప్పారు. అన్ని బస్సులు ఒకేసారి బయటకు రాకుండా కొన్నింటిని సిటీలో నుండి మరికొన్నింటిని సిటీ బయట నుండి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉందని చెప్పారు. దీనిపై నగరంలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఇక సర్కిల్స్ వద్ద అవసరమైనంత స్థలాన్ని ఉపయోగించుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలపై ఎస్పీతో మాట్లాడారు. వైన్ షాపులు ఉన్న ప్రాంతాల్లో పబ్లిక్‌కు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇక అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలన్నారు. వీటన్నింటిపై ప్రణాళిక తయారుచేసుకొని పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. త్వరలో మరోసారి సమావేశమై పురోగతిపై చర్చిద్దామని మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే ధ్యేయమన్నారు. ఈ సమావేశంలో డిటిసి శాంతకుమారి పాల్గొన్నారు.



# పేస్ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి. డివైఎఫ్ఐ



ప్రొద్దుటూరు ఆగస్టు 14 పల్లె వెలుగు ప్రొద్దుటూరు పట్టణంలోని ఎర్రగుంట్ల బైపాస్ వద్ద ఉన్న పేస్ కాలేజీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు మేరీ కుమార్,విశ్వనాథ్ లు తెలిపారు. గురువారం నాడు ప్రొద్దుటూరు కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ పిల్లలను డాక్టర్లను చేస్తామని మాయమాటలు చెప్పి జిల్లా వ్యాప్తంగా పెద్ద పెద్ద హోర్డింగులు తో భారీ ప్రచారాలు నిర్వహించి లక్షల రూపాయలు ఫీజుల పేరుతో డబ్బులు తల్లిదండ్రుల వద్ద వసూలు చేసి ఇప్పుడు గత కొద్ది రోజులుగా యాజమాన్యాల మధ్య విభేదాలు వస్తె బోర్డు తిప్పేసి విద్యార్థుల జీవితాలతో కాలేజీ యాజమాన్యం ఆడుకుంటున్నాది అన్నారు. తక్షణమే జిల్లా విద్యా శాఖాధికారులు జోక్యం చేసుకొని విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని అలాగే విద్యార్థుల భవిష్యత్ తో ఆటలాడిన పేస్ కాలేజీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. సమావేశంలో తేజ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్ పై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో గురువారం సంభవించిన క్లౌడ్ బరస్ట్ (కుంభవృష్టి), ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘోర విపత్తులో 38 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని ప్రధాని భరోసా ఇచ్చారు. "కిష్త్వార్ వరద బాధితులందరికీ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికోసం ప్రార్థిస్తున్నాను. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తాం" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కిష్త్వార్ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో ఈ విపత్తు సంభవించడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నెట్‌వర్క్ టవర్‌ను వెంటనే తొలగించాలి



ఆదోని అర్బన్ పల్లె వెలుగు.... ఆదోని పట్టణంలోని కాలేజ్ మైదానంలో ఏర్పాటుచేసే సెల్ టవర్ ను నిర్మాణం చేపట్ట రాదని %భాణూశీ% నాయకుల ఆధ్వర్యంలో నెట్వర్క్ టవర్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది %భాణూూ% రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ.....విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాలేజ్ మైదానంలో టవర్ ఉండటం వల్ల విద్యా వాతావరణం ప్రభావితం అవుతోందని వారు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ఈ విషయం పైన చొరవ చూపి వెంటనే స్పందించాల్సినటువంటి విషయం తక్షణమే టవర్‌ను తొలగించాలని, వారు హెచ్చరించారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన నెట్వర్క్ టవర్‌ను తక్షణం తొలగించాలని ఒకవేళ ఆ టవర్ ను తొలగించ లేకపోతే విద్యార్థులు అందరినీ సమీకరించి రానున్న రోజుల్లో ఆందోళనలు ధర్నాలు చేస్తామని %భాణూూ% విద్యార్థి సంస్థ గా ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ కు హెచ్చరిస్తున్నాము వేలాది మంది విద్యార్థులు ద ృష్టిలో ఉంచుకొని రేడియేషన్ సంబంధించి విద్యార్థులు అనారోగ్యాలకు ఇబ్బంది పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏదైతే టవర్ కట్టినారు తక్షణమే తొలగించాలనారు ప్రత్యేకంగా కార్యక్రమంలో నాయకులు డివిజన్ కార్యదర్శి శివ ,కార్యకర్తలు వసంత , అర్జున్,సూర్య, ప్రకాశ్,తదితరులు పాల్గొనడం జరిగింది

# రోడ్లు బాగు చేయండి సార్

## కలెక్టర్ దృష్టికి గ్రామాల సమస్యలు



హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 14 మండలంలోని గ్రామాల సమస్యలను తీర్చాలంటూ గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ను ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్ కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ హొళగుంద నుండి డాణాపురం వరకు 28 కిలోమీటర్ల ఉన్న లింక్ తార్ రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. ఈ మార్గం ద్వారా వెళ్లాలంటే వాహనదారులు హడలిపో తున్నారు. ఈరోడ్డు నిర్మించి దాదాపు 30 ఏళ్లు గడుస్తున్నా... ఒకసారి కూడా ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టలేదు. గతంలో ఈ మార్గం గుండానే అంబులెన్సు ఇతర వాహనాలు వెళ్ళేవి, ఈరోడ్డు పూర్తిగా దెబ్బతి నడంతో అంబులెన్సు ఆదోని కి చేరాలని ఆలూరు మీదుగానే వెళుతున్న పరిస్థితి నెలకొన్నది అంటే దాదాపుగా 30 కిలోమీటర్ల దారిని 60 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయవలసి వస్తున్న పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా వందవాగిలి, గజ్జహల్లి రోడ్ల నిర్మాణ పనులు చేయాలంటూ కలెక్టర్ ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బి ఎస్సీ మహేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



## గడివేముల గ్రామం నందు కుక్క కి అరుదైనా శస్త్రచికిత్స ..





గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో గ్రామంలో ఉన్న చిన్న కుక్క కు ప్రమాదం వల్ల వెనుక కాళు లు యేముక విరిగి నుజ్జు అవ్వడం తో ఈరోజు అనగా గురువారం నాడు కుక్క కి గడివేముల పశు వైద్య శాల నందు పెసరవాయి పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ బాబా ఫక్రుద్దీన్ మరియూ డాక్టర్ సాయి హరిణి కలిసి ఎముక కి లోపల రాడ్ పెట్టి శస్త్రచికిత్స చేసి కుక్క ప్రాణాలు కాపాడడం జరిగినది ఇంతటి అరుదైన చికిత్స అందించడం లో మూగజీవాలకు తిరిగి ప్రాణం పోయడం వలన కాపాడడం వైద్య సిబ్బంది సాహసాన్ని మెచ్చుకోవచ్చని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

## అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం




నంద్యాల . ఆగస్ట్ 14 . (పల్లె వెలుగు ):భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో దేవరగుట్టు దస్తగిరి సాహెబ్ వర్ధంతి సందర్భంగా సెయింట్ లూక్స్ అంధుల పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాత దేవరగుట్టు మాబు బాష ధన్యవాదములు తెలిపారు. భాను సంస్థ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ఈరోజు దేవరగుట్టు దస్తగిరి సాహెబ్ జ్ఞాపకర్థంగా ఈ కార్యక్రమం చేయడం చాల సంతోషం గా ఉంది, దేవరగుట్టు దస్తగిరి సాహెబ్ ఆత్మ శాంతించాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమం లో సభ్యులు మీడుతూరి లక్ష్మి దేవి, నాగ చంద్రిక, నాగ లక్ష్మి, రమిజబీ, శెట్టి భాస్కర్, జంగం రచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# భాష్యం స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి..





**విద్యార్థులతో లేబర్ పని చేయిస్తున్న భాష్యం స్కూల్ యాజమాన్యం...**
**15 అడుగుల 100 కేజీలు బరువున్న నిచ్చెనను దాదాపు కిలోమీటర్ దూరం 12 మంది విద్యార్థులతో మోపించిన వైనం...**
**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...**

ప్రొద్దుటూరు ఆగస్టు 14 పల్లె వెలుగు స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని భాష్యం స్కూల్ యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ఎటువంటి లేబర్ పనులు చేపించకూడదు అని చట్టం చెబుతున్నా వాటిని లెక్కచేయకుండా విద్యార్థులతో ఆగస్టు 15 రంగు కాగితాలు స్కూల్ ఆవరణంలో అతికించుటకు మల్లెలమ్మ గుడి దగ్గర బాడుగకు తీసుకున్న 15 అడుగుల ఎత్తు 100 కిలోల బరువున్న నిచ్చెనను దాదాపు కిలోమీటర్ దూరంలో ఉన్న భాష్యం స్కూల్ దగ్గరకు 12 మంది విద్యార్థులతో ఇక్కడ నుండి స్కూల్ వరకు మోపించారని వారు విమర్శించారు, ఈ విధంగా విద్యార్థులతో లేబర్ పని చేయించడం ద్వారా తెలిసి తెలియని పిల్లలు కాబట్టి అంత పెద్ద స్టాండ్ ను ఒకవేళ ఎత్తుకొని సందర్భంలో ఎవరో ఒకరి మీద పడడం జరుగుతే కాళ్లు చేతులు విరగడమే కాకుండా జరగరాని సంఘటనలు జరుగుతాయని వారు విమర్శించారు, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ లేబర్ వాళ్ళు చేసే పనిని పిల్లలతో చేపించడం అన్యాయం అని వారన్నారు ఏదైనా స్కూల్లో పని చేయించాలంటే లేబర్ వారిని పిలిపించి చేపించాల్సిన పనిని విద్యార్థులతో చేపించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, భాష్యం స్కూల్ యజమాన్యం స్టాండ్ ను ఆటోలో తీసుకొని వస్తే ఆటో వారికి 200 బాడుగ ఇవ్వవలసి వస్తుందని కక్కుర్తి పడి విద్యార్థులతో లేబర్ పని చేయించిన భాష్యం స్కూల్ యాజమాన్యంపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నాయకులు లింగమయ్య వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....

## అసిస్టెంట్ కమిషనర్ వెంకటరాజుకు మెప్మా పీడీగా పదోన్నతి.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు ఈరోజు నంద్యాల మెప్మా పిడి గా ప్రమోషన్ తీసుకున్నారు . ఈ శుభ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ వెంకటరాజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలసి మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కి దృశ్యాలతో సన్మానించి పూల బుక్కెను ఇవ్వడం జరిగింది . అనంతరం ఎన్.ఎం.డి ఫిరోజ్ ను కలిసి పూల బుక్కెను ఇవ్వడం జరిగింది.

## అన్నదాత సుఖీభవ పథకం

**రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం**
**ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**



నందవరం పల్లె వెలుగు ఆగస్టు 14 అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రాలయం రోడ్డు, ముగతి సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు ట్రాక్టర్లుతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి రైతులు భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ చిత్రపటాలకు వడ్ల గింజల (గోధుమల) తో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల అధ్యక్షులు కాసిం వలి, సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు, జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ పుష్పవతి, ముగతి ఈరన్న గౌడ్, ఎమ్మిగనూరు నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ తొగట నర్సింహులు , జనసేన ఇంఛార్జ్ రేఖాగౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఇది ప్రజాస్వామ్యం గెలిచి, నిలిచిన రోజు.

**ఇంతటి గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన ఒంటిమిట్ట, పులివెందుల ప్రజలకు ప్రత్యేక అభినందనలు.**
**మంత్రి ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్.**




పల్లె వెలుగు నంద్యాల. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో గత 14 నెలల కూటమి ప్రభుత్వ సంక్షేమ, సుపరిపాలన అభివృద్ధిపై నమ్మకం ఉంచి ఒంటిమిట్ట, పులివెందుల జడ్పిటిసి లను గెలిపించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివ ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు బాణాసంచా కాల్చి , స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గెలుపోటములకు అతీతంగా పులివెందుల్లో నియంతృత్వ ఏకగ్రీవాలకు చరమగీతం పాడిన రోజే తెలుగుదేశం పార్టీ మానసికంగా గెలిచేసిందని అన్నారు. నేడు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వయుస్సు గురించి పాప పుణ్యాల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుంది ఉందని , జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం, ఎన్నికల్లో అరాచకం అంటూ మాట్లాడుతుంటే చిన్నపిల్లలు సైతం నవ్వుకుంటున్నారని , నియంతృత్వ ఏకగ్రీవాల నుంచి బయటపడి పులివెందుల ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న రోజే మా గెలుపు ఖాయమయ్యిందని తెలిపారు. అసలు పులివెందుల చరిత్రలో ఎన్నికలే జరగని పరిస్థితి నుంచి నేడు ఎన్నికలు జరగడం, ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు స్వేఛయుత వాతావరణంలో ఓటింగ్ లో పాల్గొనడం తమకు నచ్చిన ప్రతినిధిని ఎన్నుకోవడం శుభాపరిణామని అన్నారు .పులివెందుల చీకటి అధ్యాయానికి తెరపడిన రోజు ఇదని, ఇప్పటికైనా వైసీపీ పార్టీ, జగన్ మోహన్ రెడ్డి కళ్లు తెరవాల్సిన అవసరం ఉందని అన్నారు . వైయస్సార్సీపి లాంటి అప్రజాస్వామ్యవాదులకు , అరాచక శక్తులకు ఈ ఎన్నికల ఫలితం నిజంగా చెంపపెట్టులాంటిదని తెలిపారు.

## ఫేస్,టాప్ మైండ్ జూనియర్ కళాశాల పేర్లతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టించి మోసం చేసిన ప్రొద్దుటూరు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాల డిమాండ్

ప్రొద్దుటూరు ఆగస్టు 14 పల్లె వెలుగు స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి బైపాస్ నందు గత సంవత్సరం పేస్ కాలేజ్ ఐఐటి నీట్ జేఈఈ అకాడమీ పేర్లతో ఎటువంటి పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసుకొని ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలను రాబట్టుకొని రెండు కాలేజీలుగా విడిపోయి విద్యార్థులను రోడ్డుపాలు చేసిన కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి భాస్కర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి బైపాస్ రోడ్ నందు ఒక అపార్ట్మెంట్ బిల్డింగ్ నందు పేస్ కాలేజ్ అని చెప్పేసి ఒక బోగస్ కళాశాలను ఏర్పాటు చేసి ఆ కళాశాలకు ఎటువంటి పర్మిషన్ లేకున్నా నడుపుతున్నప్పుడు విద్యార్థి సంఘాలుగా మేము జిల్లా రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన తర్వాత వీరప్పనాయన పల్లెలోని ఒక వైండప్ అయినా ఏయిడెడ్ కళాశాలను అప్పటికప్పుడు కొని దాని సిట్టింగ్ పర్మిషన్ కూడా లేకుండా ఏర్పాటు చేసుకోవడం జరిగింది . దీనిలో దాదాపు 176 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నప్పటికీ పదవ తరగతి నందు 500 పై మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఉంటే వారికి ఎటువంటి కనీస లెక్చరర్లను కూడా అక్కడ ఏర్పాటు చేసి పాఠాలు చెప్పిన ఘనత యాజమాన్యానికి లేదు ఇలా చాలామంది పిల్లలు ఇంటర్ ఫస్టియర్ లో ఫెయిల్ కావడం జరిగిందని తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించగా కృష? కాంత్ అనే ప్రిన్సిపాల్ గారు మీ పిల్లలకు మీకు ఎటువంటి తెలివి లేదని అవహేళనగా మాట్లాడటం జరిగిందని లక్షలాది రూపాయలు వసూలు చేసే ఇలాంటి విద్యాసంస్థల వల్ల ప్రొద్దుటూరు పట్టణంలోని మిగిలిన కళాశాలల యాజమాన్యాల కూడా చెడ్డ పేరు వస్తుందని విద్యార్థి సంఘాలుగా మేం తెలియచెప్తా ఉన్నాము ఇటువంటి కళాశాలపై చర్యలు తీసుకోమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం వారితో మామూళ్లకు అలవాటు పడి జిల్లా విద్యాశాఖ అధికారులు పబ్బం గడుపుకోవడం ఇలాంటి విద్యాసంస్థకు అక్రమ మార్గంలో పర్మిషన్లు మంజూరు చేయడం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు పరిపాటిగా మారిందని దీనిపైన న్యాయ విచారణ చేయాలని అలాగే ప్రొద్దుటూరు పట్టణంలో వైద్య వృత్తిలో డాక్టర్లుగా చలామణి అవుతున్న డాక్టర్ జిలాని భాష అమీర్ హాస్పిటల్ నడుపుతున్న వ్యక్తి అలాగే డాక్టర్ శంకర్ రెడ్డి వీరు ఇరువురు వైద్య వృత్తిలో ఉంటూ ఎక్కువ సంపాదన మక్కువతో ఎటువంటి కనీస సదుపాయాలు లేని రోడ్డుకు దగ్గరగా ఉన్న ఒక అపార్ట్మెంట్ను తీసుకొని ఒక ట క్కువ మైనారిటీ స్కూలుకు సంబంధించిన బస్సులను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు వ్యాన్ ఫీజ్ అని వేలాది రూపాయలను వసూలు చేయడం జరిగింది ఇప్పుడు వారి వ్యక్తిగత తగాదాలతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు రాబట్టుకొని వారికి ఎటువంటి చదువుకు సంబంధించిన క్లాసులో నిర్వహించుకోకుండా వారి యొక్క ఫర్నిచర్ ను మరొక చోటికి బ్రాంచ్ మార్చామని అక్కడికి తరలించి వారు ఇద్దరు డాక్టర్లు పోలీసు స్టేషన్ చేరిన సంఘటనలో చాలా ఉన్నాయని వీరి ఇద్దరి పైన విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేసినందుకు గాను పోలీస్ కేసులను నమోదు చేయాలని ఫీజులు రాబట్టిన తర్వాత బోర్డులు తిప్పేయడం మరొక బోర్డులను ఏర్పాటు చేయడము రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఎటువంటి గుర్తింపు తెచ్చుకోకపోవడం సౌండ్ పొల్యూషన్ లేకుండా క్లాస్ చదువులను నిర్వహించకుండా బైపాస్ రోడ్డు దగ్గర నిర్వహించడం చాలా బాధాకరమైన విషయం ఈ విధంగా విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన పై రెండు కాలేజీలుగా చెప్పబడే ఫేస్ టాప్ మైండ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అక్కడి యాజమాన్యమైన భాగస్వాములపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇటువంటి కళాశాలలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని ఇటువంటి సంఘటనలు జరుగుతున్న కూడా ఇంటర్ జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని అలాగే ఇలాంటి సంఘటనపై గుర్తించి చర్యలు తీసుకోవడంలో ప్రొద్దుటూరు తాసిల్దారు గంగయ్య గారు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహించారని వీరందరి పైన జిల్లా కలెక్టర్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారు రాష్ట్రఇంటర్మీడియట్ కమిషనర్ గారు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలో మరోసారి జరగకుండా నిర్లక్ష్యం వహించిన ప్రతి అధికారిపై ఆయా ఆయా శాఖల పరిధిలో చర్యలు తీసుకొని విద్యార్థిని విద్యార్థుల విద్యకు ఆటంకం లేకుండా వారికి ప్రభుత్వం ఆధీనంలో విద్యను అందించాలని ఇటువంటి దగా కోరులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యార్థి యువజన ప్రజా సంఘాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నాం . లేనిపక్షంలో జిల్లా వ్యాప్త రాష్ట్రవ్యాప్త ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలియజేశారు



## ప్రాథమిక సహకార సొసైటీ త్రీ సభ్యుల ప్రమాణ స్వీకారసభ

**అధ్యక్షుడుగా దూదేకుల గౌస్ పీర**
**డైరెక్టర్ సభ్యులు ఆరెకంటి దేవదాస్**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 14 ఎమ్మిగనూరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా దూదేకుల గౌస్ పీర, డైరెక్టర్ సభ్యులు మాదిగ అరికేంటి దేవదాసు కరణం రవి కుమార్ తో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ బీజేపీ కో కన్వీనర్ తొగట నర్సింహులు ,జనసేన ఇంఛార్జ్ రేఖాగౌడ్ ,నరసప్ప సుధా తదితరులు పాల్గొన్నారు





## భారత స్వతంత్ర పోరాటం ఒక అలుపెరుగని పోరాటం

ఆలేరు ఆగస్టు 14 పల్లె వెలుగు 2025 ఆగస్టు 15 న మన భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటన్న సందర్భంగా మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ

భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. అహింస సిద్దాంతాన్ని ఏకతాటిపై నడిపించిన గాంధీ, కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారు

సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారు ఇంకా ఎంతోమంది మహానుభావులు తమ జీవితాలను ధారపోశారు వారు ఎలాంటి స్వార్ధము లేకుండా దేశ ప్రగతి కోసం దేశ సంక్షేమం కోసం ముందడుగు వేశారు అని మన దేశ స్వాతంత్రం కోసం పాటుపడిన ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు నివాళి అర్పించడం మన అందరి కనీస బాధ్యత అని దేశ పురోగతికి దోహదపడే పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం దేశం కోసం మంచి పనులు చేస్తామని

ప్రతిజ్ఞ చేద్దాం అని మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుందాం అని అన్నారు అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# టేక్ కేరర్ దొంగలించిన సొమ్ము రికవరీ...

**దొంగను చేధించి సొమ్ము రికవరీ పట్టణ సీఐ ఎస్ఐ సిబ్బంది ని అభినందించిన జిల్లా ఎస్పీ 4 బంగారు గాజులు,, రెండు పొరల చైను, 2 బంగారు ఉంగరాలు ఒక జత బుట్ట కమ్మలు మొత్తం బంగారం 88.5 గ్రాములు విలువ మొత్తం 6 లక్షల 90 వేలు టేక్ కేరర్ అనంతపురం కు చెందిన నిమ్మగంటి చరణ్ సాయి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 14 2025 వ సంవత్సరం జూన్ నెలలో ఫిర్యాది ఎస్ కుమార్ స్వామి వయసు 55 సంవత్సరాలు తండ్రి ధనుంజయుడు ఇంటి నెంబర్ 1-15 21-1 గాంధీ నగర్ ఎమ్మిగనూరు టౌన్ అను వ్యక్తి తన ఉద్యోగరీత్యా వయసు పైబడిన తన తల్లిదండ్రులకు సపరియాలు చేయుటకు వీలుపడక వారి బాగోగులు చూసుకొనుటకు గాను యాల్డర్స్ టేక్ కేర్ గా హైదరాబాద్ లోనే ఒక సంస్థ వద్ద నుండి అనంతపురం టౌన్ కు చెందిన నిమ్మగంటి చరణ్ సాయి అనే వ్యక్తిని నియమించుకున్నారు. అయితే సుమారు 15 రోజుల తరువాత 02.07.2025 వ తేదీన ఉదయం సుమారు 11.00 గంటల కాలమపుడు తన తండ్రికి టేక్ కేర్ గా పెట్టుకున్న నిమ్మగంటి చరణ్ సాయి అనే వ్యక్తి, ఇంట్లో ఉన్న అల్మారా తాళం పగలగొట్టి అందులో ఉన్న 4 బంగారు గాజులు, 2 పొరల బంగారు చైను, రెండు బంగారు ఉంగరాలు ఒక జత బుట్ట కమ్మలను మొత్తం బంగారు ఆభరణాల బరువు సుమారు 88.5 గ్రాములు వాటి మొత్తం విలువ రూ ఆరు లక్షల 90000 దొంగిలించుకుని పారిపోయాడు అయితే పై విషయమై ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసులు ఆయన నేను జూలై నెలలో %జ= చీశీ 176 / 2025 ఖ/ూవఖ. 331 (3),305(ఖ) దీచీూ% గా ఎమ్మిగనూరు టౌన్ యుపిఎస్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం మైనది కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డిఎస్పీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు టౌన్ యూపీఎస్ ఇన్స్పెక్టర్ వి శ్రీనివాసులు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఎస్సై వి శ్రీనివాసులు హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ హుస్సేన్ రఘునాథ్ సుధాకర్ గోపాల్ లతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానం జోడించుకొని పై కేసు ముద్దాయిన నిమ్మగంటి చరణ్ సాయి వయసు 28 సంవత్సరాలు తండ్రి పేరు నిమ్మగంటి పుల్లయ్య నివాసం ఇంటి నెంబర్ 13-2/819 శ్రీనివాస నగర్ అన్నా క్యాంటీన్ దగ్గర అనంతపురం టౌన్ మరియు జిల్లా అనునతుడిని గుర్తించి సదురు వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి కొంత బంగారం ఆభరణాలను మరియు సదురు వ్యక్తి మన్నాపురం గోల్డ్ లోన్ నందు తనక పెట్టే డబ్బులు తీసుకున్నట్లు తెలిసి సదరు మన్నాపురం గోల్డ్ లోన్స్ వారికి నోటీస్ సర్వ్ చేసి వారి వద్ద నుండి లీగల్ గా కేసులో దొంగలించబడిన మొత్తం బంగారు ఆభరణాలను ఈ దినం అనగా 14. 8.2025వ తేదీన స్వాధీనం చేసుకోవడం అయినది పై కేసులో భాగ్యస్వాములై కేసును చేదించిన ఎమ్మిగనూరు టౌన్ సిఐ ఎస్ఐ మరియు పోలీస్ సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పి అభినందనలు తెలియజేశారు







ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా తమ ఇంట్లో ఎవరికైనా పని ఇవ్వాలనుకుంటే వారి గురించి పూర్తిగా విచారించుకొని వారి పూర్తి వివరాలు వారి నివాస ధ్వపత్రాలను తీసుకున్న తర్వాతే వాటిని నిర్ధారించుకొని పనిలో నియమించుకోవాలని తెలియజేయడమైనది పై విధంగా భవిష్యత్తులో ఇంకెవరూ మోసపోయి తమ విలువైన వస్తువులను ఆభరణాలను పోగొట్టుకోకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తున్నాము విలువైన ఆభరణాలు ధనము సేఫ్ గా బ్యాంక్ లాకర్లలో ఉంచుకోవాలని మరియు ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు ఎటువంటి పరిస్థితులలో డబ్బులు ఆభరణాలు ఇంట్లో ఉంచవద్దు అని మీరు ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని పోలీసు వారికి సమాచారం ఇస్తే మీ ఇంటి పరిసర ప్రాంతాలలో గస్తీ పోలీసు వారు నిగ పెంచడం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి వీలవుతుందని తెలియజేస్తున్నాము

## ఎం పి సంతకం ఫోర్జరీ చేసి తిరుమల దేవస్థానానికి ప్రత్యేక దర్శనం నిమిత్తం లెటర్ ప్యాడ్ తయారు చేసిన వ్యక్తిపై కేసు నమోదు.

**నంద్యాల సబ్ డివిజన్ ఎం ఎస్ పి ఎం. జావళి ఐపీఎస్.**



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు 14.08.2025 వ తేదిన నంద్యాల టౌన్ తెలుగుపేటకు చెందిన బైరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి తండ్రి నాగేశ్వర రెడ్డి అను అతను ఇచ్చిన పిర్యాధు ఏమనగా, గౌరవ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి యొక్క సంతకమును వెలుగోడు మండలము గుంతకందాల గ్రామానికి చెందిన ఇరగబోయిన వెంకటేశ్వర్లు తండ్రి చిన్న పోలయ్య అను అతను సంతకము ఫోర్జరీ చేసి ఎం పి పేరున తిరుమల దేవస్థాన ప్రత్యేక దర్శనము లెటర్ ప్యాడ్ తయారు చేసి నెల్లూరు జిల్లా కొవ్వూరు ప్రాంతానికి చెందిన జగదీష్ అనే వ్యక్తి నుండి %=ం% 1500/- లు వసూలు చేసి ఫోర్జరీ చేసిన లెటర్ ప్యాడ్ ను ఇచ్చి తిరుమల దర్శనానికి పంపించినాడు. దేవస్థాన అధికారి పి ఆర్ ఓ శంకర్ ద్వారా అందిన సమాచారము మేరకు అని తెలిసి పిర్యాధు ఇవ్వగా నంద్యాల 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు %జతీ/చీశ:80/2025 ఖ/ూవష 318(4),336(2),336(3),340(2)దీచీూ% గా కేసు నమోదు చేసి దర్యాప్తు చెయ్యడము జరుగుతుందని తెలిపారు.

## మోడీ చేసిన ఓటు చోరీ రాజ్యాంగాన్ని ఖూనీ చేయడమే ఎమ్మెల్యే జీఎస్సార్..



భూపాలపల్లి ఆగస్టు 14 పల్లె వెలుగు ప్రతినిధి: గురువారం లోకసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ మాట్లాడుతూ ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు. మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చల్లూరి. మధు,బుర్ర. కొమురయ్య,అప్పం కిషన్,దాట్ల శ్రీనివాస్,పిప్పాల రాజేందర్,జంబోజు పద్మ,చల్లూరి సమ్మయ్య,తోట రంజిత్,బౌత్ విజయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**మంత్రి పొంగులేటి ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల**

భూపాలపల్లి ఆగస్టు 14 పల్లె వెలుగు ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై చీఫ్ సెక్రెటరీ రామకృష? రావు తో కలసి గురువారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశించారు. వచ్చే మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది, ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీ ఆర్ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముంపునకు గురయ్యే ప్రాంత సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నీళ్లు చేరిన కాజ్ వేలపై రవాణా నిలిపి వేయాలని సూచించారు. బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ఎలాంటి ప్రాణ నష్టం కలుగకుండా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని, రానున్న రోజుల్లో కూడా ఇలానే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పర్యవేక్షణకు ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారులు ఉమ్మడి జిల్లాలలో పర్యవేక్షణ చేయనున్నారని తెలిపారు. ఇరిగేషన్ వనరులు ఇరిగేషన్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన తరువాత అంటు వ్యాధులు. ప్రబల కుండా అత్యవసర వైద్య సేవలు అందించాలని సూచించారు. సీఎస్ రామకృషా? రావు



మాట్లాడుతూ క్లౌడ్ బరస్ట్ వల్ల తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షపాతం అధికంగా ఉంటే పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని తెలిపారు. వాతావరణ శాఖ ముందస్తు సూచన మేరకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా చిట్యాలలో 168 మిల్లీమీటర్లు, రేగొండలో 135 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. నాలుగు కాజ్‌వేలపై నీరు చేరడంతో ప్రజల రాకపోకలు చేయకుండా పటిష్ట నియంత్రణకు పోలీస్, రెవెన్యూ, పంచాయతి సిబ్బందితో భారీ కేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రణ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, బుద్దారం ప్రభుత్వ పాఠశాలలో నీరు చేరిన నేపథ్యంలో అక్కడ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి పర్యటించి తక్షణ రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందస్తు సన్నద్ధతో యంత్రాంగం ఆసాంతం అప్రమత్తంగా ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను నియంత్రణ చేయకపోవడంతోనే కుంగిన బ్రిడ్జి

**బ్రిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే... బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి ..**

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (పల్లె వెలుగు న్యూస్) అధికలోడుతో ఇసుక లారీలు నడుస్తూ క్రమంలో బ్రిడ్జి కుంగిపోయిందని దీనికి ప్రధాన కారణం ఇసుక దందానే అని ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ మేరకు గురువారం రోజున ములుగు జిల్లాలోని జెడి మల్లంపల్లి మండలంలోని కెనాల్ దగ్గర ఉన్న కుంగిన బ్రిడ్జిని పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ బిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే, ఇసుక లారీలను నియంత్రణ చేయకపోవడంతో బ్రిడ్జి కూలిపోయిందని దీనికి బాధ్యత వహించాల్సిన అధికారులు చేతులెత్తయడం దురదృష్టకరమని ఆమె అన్నారు.

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూడా ఉందని ఆమె ఆరోపించారు.**

రోజురోజుకు వేయిల కొద్దీ ఇసుక లారీలు ఇసుకను తరలిస్తుండగా మంగపేట నుండి జెడి మల్లంపల్లి వరకు రోడ్లు గుంతల మయంగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం అధికారులు స్పందించడం లేదు అన్నారు డి ఎం ఎఫ్ టి ( %ణవీఖీ%) ఫండ్ ఉన్న కూడా రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు వినియోగించుకోవడంలేదని పత్రిక ముఖంగా ఆమె అధికారులను కోరారు. రాకపోకలకు అంతరాయం జరుగుతుందని ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తుందని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు పోరిక విజయరామ్ నాయక్, ఈసం రామ్మూర్తి, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాధురి రామయ్య, ఇరుప విజయ, ఆరేపల్లి కిషన్, కోడపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.





### ఈ రోడ్డులో ప్రయాణం అంటే హడలే

మండల పరిధిలోని బల్లికురవ మార్టూరు ఆర్అండ్‌బీ రోడ్డులో ప్రయాణం అంటే ప్రయాణికులు హడలి పోతున్నారు. ఈ రోడ్డున కొత్త వ్యక్తులు ఎవరైన వస్తే గోతులలో ఉన్న వర్షపు నీటిలో పడి ప్రమాదాల బారిన పడుతు న్నారు. అడుగడుగుకు మోకాటి లోతు గోతు లు ఉండడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే గోతుల వద్ద ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టులు చేస్తు న్నారు. అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి మర మ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బల్లికురవ నుంచి వయా నాగరాజుపల్లి మీదుగా వెళ్లే మార్టురు రోడ్డు 10 కిలోమీటర్ల ఉంది. ఈ రోడ్డును గతంలో



టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ఆరు కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుగా అభివృద్ధి పరిచారు. అనం తరం ఏడేళ్ల నుంచి మిగిలిన ఆ నాలుగు కిలో మీటర్ల మేర ఉన్న రోడ్డు గురించి ఎవరూ పట్టించుకో వడం లేదు. దీంతో రోడ్డు మొత్తం గోతలమయ మైంది. నిత్యం వందల గ్రానైట్ లారీలు ముడిరాయిని తీసు కుని గ్రానైట్ ఫ్యాక్టరీలకు ఈ రోడ్డున రాకపోకలు సాగిస్తు న్నాయి. ఈ గోతుల్లో పడి నిత్యం ఏదో ఒక లారీ బోల్తా పడుతోంది. ఇక ఆటోలలో ప్రయాణించే వారు, నిత్యం పాఠశాలకు బస్సుల్లో వెళ్లే వారు మరింత ఆందోళన చెందుతున్నారు. ఎదైన ప్రమాదం సంభవిస్తే విద్యార్థుల ప్రాణాల కు ముప్పు పొంచి ఉందని పేర్కొంటున్నారు. వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రంగా ఉంటోందని ఇప్పటికైనా అధికా రులు స్పందించి రోడ్డు అభి వృద్ధికి నిధులు మంజూరయ్యే వరకు పెద్ద గోతుల మరమ్మతు లు అయిన చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మొగుళ్లపల్లి మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వైద్యధికారిని డాక్టర్ నాగరాణి




మొగుళ్లపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 14 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ములకలపల్లి, రంగాపూర్ ,ఇప్పలపల్లి గ్రామాలలో మొగుళ్ల పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లిలో డాక్టర్ సరళ ,రంగాపూర్ లో డాక్టర్ వాణి క్యాంపు నిర్వహించినారు . ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,కాచి చల్లార్చిన నీరు తాగాలని ,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని, దోమలు కుట్టడం వల్ల మలేరియా ,చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,జ్వరాలు ఉన్నట్లయితే మా వైద్య సిబ్బంది తెలియజేయాలని తెలిపారు ఈరోజు ములకలపల్లి లో 71 మందికి రంగాపూర్ లో 66, ఇప్పలపల్లిలో 56, మందికి వైద్య పరీక్షలు చేసి 5 రక్తనాళాలు తీసి ల్యాబ్ కు పంపినారు . ఈ కార్యక్రమంలో కమిటీ హెల్త్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ,ఏఎన్ఎమ్స్ శ్రీలత ,భారతి, సువర? ,సబిదా ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రాంతీయ కేంద్రము వరంగల్ నుండి వచ్చినపరిశోధన శాస్త్రవేత్తలు





మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 14 భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటలు సాగు చేస్తున్న రైతులు పంట చేలలో వర్షపు నీటి నిలువలు లేకుండా జాగ్రత్త పడాలని వరంగల్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమ్య, మొగుళ్లపల్లి మండల వ్యవసాయ అధికారి పి సురేందర్ రెడ్డిలు సూచించారు. మొగుళ్ళపల్లి మండలంలో ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం స్థానిక మండల వ్యవసాయ అధికారి పి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమ్యతో కలిసి మొగుళ్ళపల్లి మండలంలో పత్తి, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మండలంలో సాగు చేస్తున్న పత్తి ,వరి, మొక్కజొన్న పంటల వద్ద ఉన్న రైతులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో కురుస్తున్న అతి భారీ వర్షాలకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల పలు సూచనలు అందించారు. పత్తి పంటలో ప్రస్తుతం కురుస్తున్న వర్షపు నీటిని చేనులో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు బయటకు తీసివేయాలని, పత్తి పంట అధిక వర్షాలకు గురైనప్పుడు ప్రతి మొక్క పెరుగుదలకై 19:19:19 పాలిఫీడ్ లేదా 13:0:45 మల్టీకే పోషకాలను లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలని, వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియాతో పాటు 20 కిలోల మెరువట పోటాష్ ఎరువులను భూమిలో మొక్కకి 4 అంగుళాల దూరంలో మొదల దగ్గర వేసుకోవాలని, అలాగే పత్తి చేనులో గుంపులు గుంపులుగా మొక్కలు ఎండిపోవడం లేదా వాలిపోవడం గమనించినట్లయితే వేరు కుళ్ళు లేదా భావించి మొక్కలు మొదల చుట్టూ వేరు బాగా తడిచేటట్లు లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును పోసుకోవాలని, పత్తి చేనులో అధికత్తమ ఉన్నప్పుడు ఎకరాకు 10 కిలోల ఏరియాతో పాటుగా 400 నుండి 5 గ్రాముల కార్బన్డజిం ం మాన్కోజేబ్ కలుపుకొని మొక్క మొదల దగ్గర వేసుకుంటే పార విల్ట్ ను తగ్గించుకోవచ్చునని శాస్త్రవేత్తలు అన్నారు. ప్రస్తుతం వాతావరణంలో గాలి అధిక తేమతో ఉన్నందున పత్తిలో ఆల్టర్నేరియా ఆకుమచ్చ, అసికోకైట బ్లైట్ వచ్చే అవకాశం ఉంది, కావున మల్టీకే లాంటి పోషకాలతో పాటుగా క్యాప్తన్ం హెక్సకోనజోల్ 1.5 గ్రాములు లేదా ప్రోపికొనజోల్ 1 మిల్లీలీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే నివారించవచ్చునని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. అలాగే వరి పంటలో ఒకవేళ వరి నారు ముదిరినట్లయితే రైతు సోదరులు తప్పకుండా కొనలు తుంచి నాటు వేసుకోవాలి. దీని ద్వారా కాండం తొలచు పురుగు గుడ్లను నిర్మూలించుకోవచ్చన్నారు. నాటు వేసిన 20-25 రోజుల తర్వాత ఎకరానికి 8 నుండి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు తప్పకుండా వేసుకోవాలి తద్వారా కాండం తొలుచు పురుగును నిర్మూలించవచ్చన్నారు. కావున రైతు సోదరులు పైన సూచించిన సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని శాస్త్రవేత్తలు పలు గ్రామాల రైతులకు సూచించారు. అలాగే పత్తి పంటలో నీరు నిలబడి మొక్కలు వదలిపోయిన చోట కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రాములు, మరియు ప్లాంటమైసిన్ ఒక గ్రామ్, 10 లీటర్ల నీటితో కలిపి మొక్కల మొదలు దగ్గర పోయాలని, అదేవిధంగా

రసం పీల్చే పురుగు ఉధృతి ఉన్నచోట ఇమిడాక్లోప్రైడ్ 2.5 మిల్లీలీటర్లు 10 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలని, గులాబీ రంగు పురుగు ఉధృతి గమనించడం కోసం లింగాకర్షక బట్టలు పెట్టుకోవాలని, అదేవిధంగా మొక్కజొన్నలో ముప్వ పురుగు ఉన్నచోట ఇమమెక్టిన్ బెంజోట్ నాలుగు మిల్లీలీటర్లు 10 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలన్నారు. పెసర పంటలో క్లోరాంత్రిని రోల్ 60 గ్రాములు ఒక ఎకరానికి స్ప్రే చేయాలని, వరి పంటలో నీరు తీసివేసి 35 కిలోల యూరియా, 15 కిలోల పోటాష్ వారం రోజుల్లో రెండు దాఫాలుగా వేసుకోవాలని, అదేవిధంగా వరిలో తుంగ నివారణ కోసం 500 మిల్లీలీటర్ ఒక ఎకరానికి స్ప్రే చేయాలని రైతులకు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు







## ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి ఆగస్టు 14 పల్లె వెలుగు ప్రతినిధి: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలోనీ వ్యాపార సముదాయాలు మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వివిధ వ్యాపార సంస్థలు, జెన్కో సహకారంతో ఏర్పాటు చేసిన 160 సీసీ కెమెరాలను ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందరరేగా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జెన్కో, జిల్లా కేంద్రంలోని వివిధ వ్యాపార వాణిద్య, మరియు దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.నేరాలను తక్షణమే పరిష్కారించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.భూపాలపల్లి జిల్లాలో గతంలో ఉన్న సీసీటీవీ కెమెరాస్ కన్నా అత్యంత ఆధునిక టెక్నాలజీతో కూడిన కెమెరాస్ ఇన్స్టాలేషన్ చేశామని,రేగొండ నుంచి కాళేశ్వరం వరకు నిఘా నేత్రం ద్వారా నిఘా ఉంటుందని పేర్కొన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలనీ ఎస్పీ కోరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..నేరాల అదుపు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.మిస్టరీ కేసులను చేధించటంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.పట్టణంలోనే కాదు గ్రామాల్లో సైతం నేరాల కట్టడికి సీసీ కెమెరాలు వినియోగించాలన్నారు. జిల్లా కేంద్రంలో దొంగతనాలు జరుగుతున్నాయని, నేరాలను అరికట్టడానికి సిసి కెమెరాలు చాలా ముఖ్యమని, ప్రతి చోట సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు అరికట్టడం తొందరగా జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖకు తమ సంపూర? సహకారం ఉంటుందని అన్నారు. నాయకులు వ్యాపారవేత్తలు దాతలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, సింగరేణి జిఎం రాజేశ్వరావు, పట్టణ ఛాంబర్ అఫ్ కామర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంచంద్రరావు, డా.కిరణ్,డిఎస్పి సంపత్ రావు,సీఐ నరేష్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## శ్రీ మాత పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి ఆగస్టు14(పల్లె వెలుగు దినపత్రిక) కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి పట్టణంలోని శ్రీమాతా పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల కార్యక్రమాలలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం గుప్తా సత్యం మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ గుప్తా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ వైసీపీ వెంకటయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భావాండ్ల మధు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ శ్రీధర్ భగత్ సింగ్ ప్రదీప్ ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నాం:

### బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్.



తెలంగాణ రాష్ట్రంలో రైతుల రాజ్యంలో రాక్షస పాలన చేయడాన్ని సహించబోమన్న దారమోని గణేష్ ,పోడు భూముల పరిరక్షించడం రైతుల పక్షాన నినదించడం రైతు కూలీల అక్రమ అరెస్టులను వ్యతిరేకించడం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంలో ఉండి రైతుల పక్షాన పోరాటం చేసి స్వేఛ్ఛకూడా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీకి లేదా అని ప్రశ్నిస్తున్నాం... రైతుల పైన రేవంత్ ప్రభుత్వానికి పోడు భూముల రైతులపైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటు. ఈరోజు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? కౌటాలా పోలీసు స్టేషన్ లో నిర్బంధించారు

## టాలీవుడ్‌పై అల్లు అరవింద్ సంచలన వ్యాఖ్యలు

జాతీయ అవార్డులకు ఎంపికైన వారిని సత్కరించకపోవడంపై ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'సైమా' (సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) బృందం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎవరి కుంపటి వారిదేనని వ్యాఖ్యానించారు. జాతీయ పురస్కారాల్లో తెలుగు సినిమాకు ఏడు అవార్డులు వచ్చాయని, 'సైమా' స్పందించి అవార్డు విజేతలను సత్కరించడం అభినందనీయమని అన్నారు. జాతీయ అవార్డులు వచ్చినా మన సినిమా పరిశ్రమ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ అవార్డులను ఒక పండుగగా జరుపుకోవాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం.

### వెంకటాపూర్ మండలం విద్యుత్ శాఖ అధికారులు.



ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (పల్లె వెలుగు న్యూస్ )వెంకటాపూర్ (రామప్ప) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కోసం విద్యుత్ ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా అధికారులు విద్యుత్ ప్రమాదాల ప్రధాన కారణాలు మరియు జాగ్రత్తలను వివరించారు:

**విద్యార్థులు (తల్లిదండ్రులు కూడా)పాటించవలసిన జాగ్రత్తలు** తడిచిన చేతులతో విద్యుత్ పరికరాలు తాకరాదు. వర్షాకాలంలో కరెంట్ స్తంభాలను పట్టుకోరాదు. పడిపోయిన విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లరాదు, తాకరాదు. పవర్ లైన్ దగ్గర గాలిపటాలు ఎగరేయరాదు. కరెంట్ ఉన్న తీగల దగ్గర ఇనుప దండలు వాడరాదు. వాటర్ హీటర్, చార్జర్ వైర్లను చిన్నపిల్లలకు అందుబాటులో ఉంచరాదు. నాసిరకం వైర్లు, స్విచ్ బోర్డులు వాడరాదు. ఇంటి పరికరాలకు ఎర్తింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. ఛార్జింగ్ పెడుతూ ఫోన్ మాట్లాడరాదు లేదా ఆటలు ఆడరాదు. చిన్నపిల్లలు స్విచ్ బోర్డుల దగ్గరకు వెళ్లకుండా చూడాలి. విద్యార్థులు రైతులకు చెప్పవలసిన జాగ్రత్తలు ట్రాన్స్ఫార్మర్ల దగ్గర పశువులను మేపరాదు. పంటచేలకు కరెంట్ ఫెన్సింగ్ వాడరాదు. ఇనుప స్టార్టర్ బాక్సులను వాడరాదు. కరెంట్ లైన్ల క్రింద నిర్మాణాలు చేయరాదు. ఇంటి దగ్గర కరెంట్ వాడకానికి కోక్కాలు వాడరాదుబీ సర్వీస్ వైర్‌ను అధికారుల ద్వారా కనెక్ట్ చేయించుకోవాలి. ట్రాన్స్ఫార్మర్ రిపేర్‌ను రైతులు స్వయంగా చేయరాదుబీ అధికారులు వచ్చే వరకు వేచి ఉండాలి. మోటార్ సర్వీస్ వైర్లు కరెంట్ లైన్‌కు కనెక్ట్ చేసేటపుడు, మూడు వైర్లను ఒకే సమయంలో కలిపి, ఒక మీటర్ దూరంలో ముడివేయాలిబీ విడిగా తగిలించరాదు ప్రమాదం జరిగినప్పుడు చేయవలసినవి ప్రమాదంలో ఉన్న మనిషి/జంతువు/వస్తువును నేరుగా తాకరాదు. పొడి కర్ర, ప్లాస్టిక్ పైప్ లేదా ఇన్సులేటెడ్ వస్తువు ద్వారా మాత్రమే వేరుచేయాలి. వెంటనే ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలి ఎలాంటి విద్యుత్ సమస్యలకైనా టోల్‌ఫ్రీ నంబర్ 1912 కి సమాచారం ఇవ్వాలి ఈ కార్యక్రమం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి, విద్యుత్ శాఖకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ బి. సాంబరాజు, లైన్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ రాజు పాల్గొన్నారు


## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నబి



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 14 భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులతో కలిసి గోడపత్రికలను మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని సిపిఐ జెండా ముందు ఆవిష్కరించారు. ఈ సందరరేగా సీఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నబి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను ఈ నెల ఆగస్టు 19నుండి 22వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా,కార్యదర్శి కే నారాయణ లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన నిరంతరం పేదల పక్షాన పోరాటం చేసేది కేవలం కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నకిలీ ఓట్లతో అధికారంలోకి రావడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. నరేంద్ర మోడీ ఎన్నికల కమిషన్, ఈడి తన గుప్పెట్లో ఉంచుకొని ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. దేశ ప్రజలకు ఎన్నికల వ్యవస్థ పైన నమ్మకం పోయిందని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలో భవిష్యత్ కార్యచరణ రూపొందించుకొని ఆందోళన పోరాటాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. కొత్త పింఛన్లను మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. మేడ్చల్ జిల్లాలో జరిగే సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుల మండల కార్యదర్శి, నిమ్మల రాజయ్య, మండల సహాయ కార్యదర్శి సుదిమల్ల స్వామి, రాజయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు హాజరైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్,ఆగస్టు 14, పల్లె వెలుగు,ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ శామీర్పేట్ మండలం అధ్యక్షులు వై. శంకర్ గౌడ్ పుత్రుడు శివ వర ప్రసాద్ శివాని ల వివాహం కండ్లకోయ కే ఎస్ అర్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు, మేడ్చల్ నియోజకవర్గం కీసర గ్రామానికి చెందిన భైరబోయిన జంగాలు యాదవ్ మరియు చంచు పెద్దోళ సత్యనారాయణ యాదవ్ కుమారుడు, కుమార్తె, సాయి కుమార్ యాదవ్, హైమావతి ల వివాహం అన్నపూర? ఫంక్షన్ హాల్ బోగారం లో వైభవంగా నిర్వహించారు,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలం గౌడవెల్లి వాస్తవ్యులు బైకాడి రామ్ రెడ్డి శ్రీమతి వరమా గార్ల పుత్రిక మమత అరవింద్ రెడ్డి ల వివాహం ఘాట్కేసర్ లోని డి జి ఆర్ కన్వెన్షన్ ఘనంగా నిర్వహించారు, టీం రేవంత్ అన్న ముఖ్య నాయకులు కందడి అంజి రెడ్డి ఆహ్వానం మేరకు కోట లక్ష్మ రెడ్డి శ్రీమతి రాధ గార్ల పుత్రిక స్నేహ మనీష్ రెడ్డి ల వివాహం మన్నెగూడ లోని బీ యం ఆర్ సార్థ కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ వాస్తవ్యులు ముద్దం లక్ష్మణ్ యాదవ్ పుత్రుడు సాయి కుమార్ యాదవ్ వివాహం చర్లపల్లి శ్రీ కృష? కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు పోచారం మున్సిపాలిటీ వాస్తవ్యులుదేవసాని రవి పుత్రుడ అఖిల్ వివాహం(కె బి ఆర్) కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు ఈ వేడుకలకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,తదితర నాయకులతో కలిసి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నేతలు.
### డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్



**పల్లె వెలుగు న్యూస్** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామ ప్రజలకు త్వరలో ఒక శుభవార్త అందనుందని, గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. గురువారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పలువురు కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్ సునీతతో కలిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే సంపూర? సహకారంతో ఈ సమస్యను పరిష్కరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ?ఈ డంపింగ్ యార్డ్ కారణంగా గ్రామంలో పర్యావరణ సమస్యలు, దుర్వాసన వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యంగా సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించేందుకు క ృషి చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో నాయకులు ఈ సమస్య పరిష్కారం కోసం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శనంలో త్వరలోనే డంపింగ్ యార్డ్‌ను తరలించి, సోలిపూర్ గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వారు ఆరా తీశారు. ఈ పరిశీలనలో సీనియర్ నాయకులు రఘు నాయక్, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, సర్వర్ పాషా, గోపాల్ నాయక్, అనిల్, జంగారి రవి, ఇస్తాక్ తదితరులు పాల్గొన్నారు.? ఎమ్మెల్యే చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆచారి పై విమర్శలు చేసే స్థాయి మీకు లేదు ఖబర్దార్అంటున్నబిజెపినాయకులురాష్ట కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్




**పల్లె వెలుగు న్యూస్** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు,ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గన్నోజు బాబీదేవ్ మాట్లాడుతూ,క్యాంప్ ఆఫీస్ ఇచ్చింది ప్రజల సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డ కాదు,సెటిల్మెంట్లకు అడ్డగా మారింది,కల్వకుర్తి ఎమ్మెల్యే మీరు వచ్చి 20 నెలలు పూర్తి అయింది.కానీఇంతవరకు విద్యార్థులకోసం ఒక గ్రంథాలయాన్నికట్టలేకపోయారు. గ్రంథాలయం పక్కనే బెల్టు షాపులు ఉన్నాయి,వాటి వల్లయువత మత్తు పదార్థాలకుబానిసవుతున్నారు. ఆచారి పై మాట్లాడితే ఎమ్మెల్యేగా మీరు మాట్లాడండి కానీ ఎవరో మాట్లాడితే మేము సహించాంఅంటూమండిపడ్డారు,అదేవిధంగా బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాజకీయంగా విమర్శలు చేస్తే మీరు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తారా ఇది ఎంతవరకు సమంజసం మేము మీ మీదవ్యక్తిగతవిమర్శలుచేయాలనుకుంటే మీరు కల్వకుర్తిలో తిరగలేరు.బ ృంగి ఆనంద్ కుమార్, సర్పంచ్ గా ఉన్న రోజుల్లో ఎంతో అవినీతి పనులు చేయడం జరిగిందని గ్రామపంచాయతీకి కేటాయించిన ప్లాట్లను అమ్ముకున్న ఘన చరిత్ర తనకు ఉందని గ్రామ పంచాయతీకి చెందిన ప్లాట్లను ప్రభుత్వానికి అప్పజెప్పాలనీ, తాను అమ్మిన ప్లాట్ల దగ్గరికి ప్రతి బిజెపి నాయకుడు వెళ్లి చర్చ పెడతామని చర్చకు నువ్వు సిద్ధమా బ ృంగి ఆనంద్ కుమార్ బహిరంగ చర్చకు మేము రెడీ అంటూ బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడితే అరెస్టు లా...

## ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్



**వెల్దండ ఆగస్టు 14 పల్లె వెలుగు దినపత్రిక** ఆకలి చావుల అంచున ఉన్న దిందా గ్రామ ప్రజలకు రైతులకు మద్దతు తెలిపిన సుప్రీం స్వేరో డాక్టర్ %=ా% ప్రవీణ్ కుమార్ ను పోలీస్ లు అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరమని సీనియర్ స్వేరో నాయకులు దుబ్బ నాగేష్ దుయ్యబట్టారు.గురువారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వేరో నాయకులు జంగిలి నిరంజన్ మాట్లాడుతూ మా భూమి మాకు కావాలని దిందా నుండి హైదరాబాద్ వరకు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ ముఖ్యమంత్రి నీ కలవాలని వస్తున్న పోడు రైతులకు అండగా ఉన్న మాజీ అడిషనల్ డీజీపీ %=ా% ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామికం అని వారన్నారు. ప్రభుత్వానికి పోడు భూముల రైతులపైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ చలిచిలమ జ్యోతి నిరంజన్,నాయకులు ఏకుల శ్రీను,మంగళగిరి సత్యం వెంకటయ్య,సంజీవ్,జగన్ స్వేరో నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## పట్టు తప్పితే నీటి ప్రవాహంలోకే



**పల్లె వెలుగు న్యూస్** జడ్చర్ల బుధవారం రాత్రి నుంచి కురిసిన అతి భారీ వర్షానికి జడ్చర్ల పట్టణంలో ఎటు చూసినా జలమయంగా మారింది. ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహాలు ప్రవహిస్తున్నా కానీ పాఠశాలలకు సెలవులు ప్రకటించకపోవడంతో విద్యార్థులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వరదనీటిలో పాఠశాలలకు వెళ్లేందుకు నరకయాతన పడుతున్నారు. జడ్చర్ల పట్టణంలోని పద్మావతి కాలనీలో అక్షర స్కూల్ వద్ద ప్రధాన రోడ్డు పై ఎగువ నుంచి ఉద్ధ ృతంగా వరద నీరు ప్రవహిస్తుండడంతో విద్యార్థులు పాఠశాలకు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఇలాంటి సమయంలో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించకపోవడం పాఠశాలల నిర్వహణ యధావిధిగా కొనసాగించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి..

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం: చీఫ్ బ్యూరో ఆగస్టు 14 పల్లె వెలుగు** జిల్లా కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ లో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద డయాస్ లు, రెండు చిన్న డయాస్ లు, ఒక గ్యాలరీ, స్టాల్స్, వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ఏర్పాటు చేశామన్నారు. వేడుకల నిర్వహణ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లు చేయడం జరుగుచున్నదన్నారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ ను అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేశామన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటరు కూడా ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, ఓఅర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్దం చేశామన్నారు. వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పని చేయాలని కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్క ృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న ద ృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని అన్నారు ఉపరితల ద్రోణి వలన భారీ వర్షాలు, బలమైన గాలు వీచే అవకాశం ఉన్నందున ఇటువంటి ఇబ్బందులు లేకుండా వేదికలు, స్టాల్స్, పగడ బందీగా ఉండేటట్లు చర్యలు తీసుకోవడం జరిగిందని జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఏర్పాట్లు పరిశీలన సందర్భలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు వున్నారు..



## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు,చీఫ్ బ్యూరో ఆగష్టు, 14 పల్లె వెలుగు** ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో శుక్రవారం నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ముఖ్య అతిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు విచ్చేసే ప్రతీ ఒక్కరూ కూర్చునేందుకు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని, సాంస్క ృతి ప్రదర్శనలు, ప్రగతి శకటాల ప్రదర్శన, వివిధ శాఖలు ఏర్పాటు చేసే స్టాల్స్ నిర్వహణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఏ .ఆర్. డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్. ఐ పవన్ కుమార్, ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ప్రభ ృతులు పాల్గొన్నారు.

### జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన అభివ ృద్ధి పనులను ప్రారంభించిన .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

## భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

**భీమవరం చీఫ్ బ్యూరో ఆగస్టు 14 పల్లె వెలుగు** భీమవరం బాంబే స్వీట్స్ కూడలిలోని గాంధీజీ విగ్రహం వద్ద దాత బాంబే స్వీట్స్ యాజమాన్యం దాత పొత్తూరి బాపిరాజు సొంత ఖర్చులతో చేపట్టి పూర్తి చేసిన అభివ ృద్ధి లాన్, మొక్కలు ఏర్పాటు, వాటర్ ఫౌంటెన్, పెయింటింగ్, బ్యాక్ డ్రాప్ పనులను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు సంయుక్తంగా ప్రారంభించారు. తొలుత గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం అభివ ృద్ధిలో భాగంగా పలు అభివ ృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా నేడు గాంధీజీ విగ్రహం వద్ద పూర్తి చేసుకున్న అభివ ృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులతో కలిపి ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భీమవరం అభివ ృద్ధికి దాతలు సహకారం మరువలేనిదన్నారు.స్థానిక శాసనసభ్యులు మరియు పి ఎస్ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహకారంతో భీమవరంలో సుందరీకరణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పనులను పూర్తిచేసి భీమవరం పట్టణాన్ని ఆకర్షణీయంగా తయారు చేయడానికి క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాంబే స్వీట్స్ యజమాని పొత్తూరి బాపిరాజు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ఏం సి వైస్ చైర్మన్ బండి రమేష్, సూర్యమిత్ర ఎగ్జామ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి యర్రంకి సూర్యారావు, స్థానిక నాయకులు చంద్రశేఖర్, కేత శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వంగూరు మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు



**వంగూర్ ఆగస్ట్14 పల్లె వెలుగు దినపత్రిక** మండల కేంద్రంలో శ్రీ గెల్వాలాంబ మాత అమ్మవారి బోనాల జాతర సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ రావు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి నారాయణరావు ప్రవీణ్ రెడ్డి సురేష్ ఎల్లయ్య గౌడ్ మాజీ వైసీపీ నరసింహారెడ్డి కోఆప్షన్ మెంబర్ అమిద్ మధు శ్రీపతిరావు నారాయణ చంద్రయ్య నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సాజిదా బేగం కుటుంబానికి 75 వేల రూపాయల ఆర్థిక సాయం



**పల్లె వెలుగు న్యూస్** కేశంపేట మండలం లేమామిడి గ్రామానికి చెందిన సాజిదా బేగం గుండెపోటుతో నాలుగు రోజుల క్రితం మ ృతి చెందారు. ఆమె మ ృతి పట్ల సంతాపం తెలియజేసి, ఆత్మశాంతి కోరుతూ.. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో 75 వేల రూపాయలు సేకరించి భర్త మొయినుద్దీన్ కుమారుడు ఫయాజ్‌కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనుద్దీన్, ఫయాజ్, ఎండి ఫరూక్, ఎండి బాసిత్, ఎండి ఇతిహాజ్, జగత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, టి. హరీశంకర్, జి. జాంగిర్, జి. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు తోచిన సాయాన్ని అందిస్తూ ఆదుకుంటామని తెలిపారు. గోగు వెంకట్ నారాయణ రెడ్డి, సహా గ్రామ పెద్దలు, యువకులు ఈ సహాయానికి సహక రించారని చెప్పారు. భవిష్యత్తులో గ్రామంలో పేదలను ద ృష్టిలో ఉంచుకొని సాయ సహకారాలు అందించడానికి యువకులు ముందు వరసలో ఉన్నారని తెలిపారు.బీద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చాన గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్.

## ఘనపురం పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం



**భూపాలపల్లి ఆగస్టు 14 పల్లె వెలుగు ప్రతినిధి:** ఘనపురం మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులతో కలిసి ఎస్పి కిరణ్ ఖరే గురువారం ప్రారంభించారు.గతంలో చిట్యాల సర్కిల్ లో ఘనపురం, రేగొండ ఉండేది. నూతంగా కొత్తపల్లి గోరి పోలీసు స్టేషన్ ఏర్పాటుతో ఘనపురం, రేగొండ, కొత్తపల్లి గోరిని నూతన పోలీసు సర్కిల్ గా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సీఐ కరుణాకర్ రావును జిల్లా ఎస్పీ నియమించారు. దీంతో ఘనపురం పోలీస్ స్టేషన్ పై అంతస్తులో నూతన సర్కిల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే కలెక్టర్, ఎస్పీ పూజలు చేసి,కార్యాలయాన్ని ప్రారంభించి, సిఐ కరుణాకర్ రావును అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యే ఎస్పీ మాట్లాడుతూ ఘనపురం జిల్లా కేంద్రానికి దీటుగా అభివ ృద్ధి చెందుతున్నదనీ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తతకూడదని, పరిపాలన సౌలభ్యం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం నూతన సర్కిల్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నరేష్ కుమార్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సిఐ మల్లేష్, గణపురం ఎస్సై అశోక్, గణపురం ఎమ్మార్వో, ఎంపీడీవో ఘనపురం మండల రాజకీయ నాయకులు, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# భారీ వర్షం.. తెగిన రోడ్డు.!

**పల్లె వెలుగు న్యూస్** మహబూబ్నగర్ జిల్లాలోని దివిటిపల్లి ఐటీ పార్కు సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న రోడ్డు భారీ వర్షాలకు తెగిపోయింది. గత 2 రోజులుగా కురుస్తున్న వర్షాలకు దుందుభి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా చుట్టుపక్కల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రమాదవశాత్తు ఓ ప్రైవేట్ బస్సు వాగులో పడిపోయింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.



# ఫేస్,టాప్ మైండ్ జూనియర్ కళాశాల పేర్లతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టించి మోసం చేసిన ప్రొద్దుటూరు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని

## విద్యార్థి యువజన ప్రజాసంఘాల డిమాండ్



ప్రొద్దుటూరు ఆగస్టు 14 పల్లె వెలుగు స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి బైపాస్ నందు గత సంవత్సరం పేస్ కాలేజ్ ఐఐటి నీట్ జేఈఈ అకాడమీ పేర్లతో ఎటువంటి పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసుకొని ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలను రాబట్టుకొని రెండు కాలేజీలుగా విడిపోయి విద్యార్థులను రోడ్డుపాలు చేసిన కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి భాస్కర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందరరేగా మాట్లాడుతూ గత సంవత్సరం ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి బైపాస్ రోడ్ నందు ఒక అపార్ట్మెంట్ బిల్డింగ్ నందు పేస్ కాలేజ్ అని చెప్పేసి ఒక బోగస్ కళాశాలను ఏర్పాటు చేసి ఆ కళాశాలకు ఎటువంటి పర్మిషన్ లేకున్నా నడుపుతున్నప్పుడు విద్యార్థి సంఘాలుగా మేము జిల్లా రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసిన తర్వాత వీరప్పనాయన పల్లెలోని ఒక వైండప్ అయినా ఏయిడెడ్ కళాశాలను అప్పటికప్పుడు కొని దాని సిట్టింగ్ పర్మిషన్ కూడా లేకుండా ఏర్పాటు చేసుకోవడం జరిగింది . దీనిలో దాదాపు 176 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నప్పటికీ పదవ తరగతి నందు 500 పై మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు ఉంటే వారికి ఎటువంటి కనీస లెక్చరర్లను కూడా అక్కడ ఏర్పాటు చేసి పాఠాలు చెప్పిన ఘనత యాజమాన్యానికి లేదు ఇలా చాలామంది పిల్లలు ఇంటర్ ఫస్టియర్ లో ఫెయిల్ కావడం జరిగిందని తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థుల తల్లిదండ్రులు యాజమాన్యాన్ని ప్రశ్నించగా కృష్? కాంత్ అనే ప్రిన్సిపాల్ గారు మీ పిల్లలకు మీకు ఎటువంటి తెలివి లేదని అవహేళనగా మాట్లాడటం జరిగిందని లక్షలాది రూపాయలు వసూలు చేసే ఇలాంటి విద్యాసంస్థల వల్ల ప్రొద్దుటూరు పట్టణంలోని మిగిలిన కళాశాలల యాజమాన్యాల కూడా చెడ్డ పేరు వస్తుందని విద్యార్థి సంఘాలుగా మేం తెలియచెప్తా ఉన్నాము ఇటువంటి కళాశాలపై చర్యలు తీసుకోమని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడం వారితో మామూళ్లకు అలవాటు పడి జిల్లా విద్యాశాఖ అధికారులు పబ్బం గడుపుకోవడం ఇలాంటి విద్యాసంస్థకు అక్రమ మార్గంలో పర్మిషన్లు మంజూరు చేయడం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు పరిపాటిగా మారిందని దీనిపైన న్యాయ విచారణ చేయాలని అలాగే ప్రొద్దుటూరు పట్టణంలో వైద్య వృత్తిలో డాక్టర్లుగా చలామణి అవుతున్న డాక్టర్ జిలాని భాష అమీర్ హాస్పిటల్ నడుపుతున్న వ్యక్తి అలాగే డాక్టర్ శంకర్ రెడ్డి వీరు ఇరువురు వైద్య వృత్తిలో ఉంటూ ఎక్కువ సంపాదన మక్కువతో ఎటువంటి కనీస సదుపాయాలు లేని రోడ్డుకు దగ్గరగా ఉన్న ఒక అపార్ట్మెంట్ను తీసుకొని ఒక ట క్కువ మైనారిటీ స్కూలుకు సంబంధించిన బస్సులను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు వ్యాన్ ఫీజ్ అని వేలాది రూపాయలను వసూలు చేయడం జరిగింది ఇప్పుడు వారి వ్యక్తిగత తగాదాలతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు రాబట్టుకొని వారికి ఎటువంటి చదువుకు సంబంధించిన క్లాసులో నిర్వహించుకోకుండా వారి యొక్క ఫర్నిచర్ ను మరొక చోటికి బ్రాంచ్ మార్చామని అక్కడికి తరలించి వారు ఇద్దరు డాక్టర్లు పోలీసు స్టేషన్ చేరిన సంఘటనలో చాలా ఉన్నాయని వీరి ఇద్దరి పైన విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేసినందుకు గాను పోలీస్ కేసులను నమోదు చేయాలని ఫీజులు రాబట్టిన తర్వాత బోర్డులు తిప్పేయడం మరొక బోర్డులను ఏర్పాటు చేయడము రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఎటువంటి గుర్తింపు తెచ్చుకోకపోవడం సౌండ్ పొల్యూషన్ లేకుండా క్లాస్ చదువులను నిర్వహించకుండా బైపాస్ రోడ్డు దగ్గర నిర్వహించడం చాలా బాధాకరమైన విషయం ఈ విధంగా విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన పై రెండు కాలేజీలుగా చెప్పబడే ఫేస్ టాప్ మైండ్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అక్కడి యాజమాన్యమైన భాగస్వాములపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఇటువంటి కళాశాలలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని ఇటువంటి సంఘటనలు జరుగుతున్న కూడా ఇంటర్ జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు న్యాయమని అలాగే ఇలాంటి సంఘటనపై గుర్తించి చర్యలు తీసుకోవడంలో ప్రొద్దుటూరు తాసిల్దారు గంగయ్య గారు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహించారని వీరందరి పైన జిల్లా కలెక్టర్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారు రాష్ట్రఇంటర్మీడియట్ కమిషనర్ గారు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలో మరోసారి జరగకుండా నిర్లక్ష్యం వహించిన ప్రతి అధికారిపై ఆయా ఆయా శాఖల పరిధిలో చర్యలు తీసుకొని విద్యార్థిని విద్యార్థుల విద్యకు ఆటంకం లేకుండా వారికి ప్రభుత్వం ఆధీనంలో విద్యను అందించాలని ఇటువంటి దగా కోరులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యార్థి యువజన ప్రజా సంఘాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నాం . లేనిపక్షంలో జిల్లా వ్యాప్త రాష్ట్రవ్యాప్త ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలియజేశారు

# భారత స్వతంత్ర పోరాటం ఒక అలుపెరుగని పోరాటం

ఆలేరు ఆగస్టు 14 పల్లె వెలుగు 2025 ఆగస్టు 15 న మన భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటన్న సందరరేగా మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో త్యాగాలకు ప్రతీక. అహింస సిద్ధాంతాన్ని ఏకతాటిపై నడిపించిన గాంధీ, కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారు సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారు ఇంకా ఎంతోమంది మహానుభావులు తమ జీవితాలను ధారపోశారు వారు ఎలాంటి స్వార్ధము లేకుండా దేశ ప్రగతి కోసం దేశ సంక్షేమం కోసం ముందడుగు వేశారు అని మన దేశ స్వాతంత్రం కోసం పాటుపడిన ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు నివాళి అర్పించడం మన అందరి కనీస బాధ్యత అని దేశ పురోగతికి దోహదపడే పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం దేశం కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం అని మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుందాం అని అన్నారు అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభ కలిగిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఆర్థిక సహాయం.

## హెచ్ఎం బండారు నరేందర్







కేసముద్రం, ఆగస్టు 14 పల్లె వెలుగు :కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు కెనరా బ్యాంక్ అందించే కెనరా విద్యా జ్యోతి పథకం క్రింద అందజేయు ఉపకార వేతనంకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఒక ప్రకటన విడుదల చేస్తూ కెనరా బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా శిక్షిత్ భారత్, వికసిత్ భారత్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు అమనగల్ కెనరా బ్యాంక్ మేనేజర్ అజ్మీర జగన్, ఫీల్డ్ ఆఫీసర్ కొడారి శరత్ చంద్ర వెల్లడించినట్లు తెలిపారు. అందులో భాగంగానే కల్వల పాఠశాల షెడ్యూల్డ్ గిరిజన విద్యార్థినిలు ధరావత్ నవ్య, అజ్మీర నిహారిక, బాదావత్ మేఘన, బానోత్ ఝాన్సీ, భూక్య కావ్య, బాదావత్ అనూష లు ఎంపికైనట్లు ప్రకటించారు. ఆరు, ఏడు తరగతుల విద్యార్థినిలకు రూ.3 వేలు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థినీలకు రూ.5 వేల చొప్పున 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా పాఠశాలలో అందజేయనున్నట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడానికి కెనరా బ్యాంక్ లాంటి సంస్థలు వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఈ సందరరేగా విద్యార్థులను ఉద్దేశిస్తూ చదువులో బాగా రాణించాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. తమ పాఠశాల విద్యార్థులను ఎంచుకున్నందుకు అమనగల్ కెనరా బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాచకొండ ఏకాంబరం, బేతి సత్యనారాయణ, తండ సదానందం, వేముల నాగేందర్, రాగి బిక్షపతి, ఎం.యాకాంబ్రం, వి.రాజేంద్ర చారి, కొడారి రాములు, మార్గం.శ్రీనివాస్, కే.పార్వతి, జుబేర్ అలీ, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి.నాగరాజు, ఆవుల లింగయ్య, సిఆర్పి ఉదయ్ కుమార్, ఎస్.సునిల్, ఎస్.రాధ పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ వేడుకలు నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం

## ఆలమూరులో బస్సు ఎక్కి చర్చించిన చంద్రబాబు



ఆలమూరు చీఫ్ బ్యూరో ఆగస్టు 14 పల్లె వెలుగు రాష్ట్రంలో మహిళలు అందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. స్వతంత్ర దినోత్సవం సందరరేగా ఆగస్టు 15 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుంది."స్త్రీ శక్తి" పేరుతో ఈ పథకాన్ని రూపొందించారు. పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ ఈ అయిదు రకాల బస్సులలో రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా మహిళలు ప్రయాణించవచ్చు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల పర్యటనకు వచ్చినప్పుడు ఆలమూరు నుంచి జొన్నాడ వరకూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఉచిత బస్సు సౌకర్యం హామీ కి సంబంధించి మహిళా ప్రయాణికులతో చర్చించారు.2023 ఆగస్టు 17న ఈ బస్సు ప్రయాణం చేసారు. ఈ పథకం రూపకల్పనకు సంబంధించి అనేక మంది మహిళా ప్రయాణికులతో ఆయన సమీక్షించి సూపర్ సిక్స్ హామీగా చేర్చారు. ఇప్పుడు ఆ పథకం అమలు చేస్తుండటంతో కొత్తపేట నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఆ బస్సు ప్రయాణంలో చంద్రబాబుతో పాటు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్,మాజీ జెడ్పీటీసీ దండంగి మమత,చింతలూరు మాజీ సర్పంచ్ వాకా సుబ్బలక్ష్మి దేవి, ఆలమూరు మాజీ ఎంపిటిసి అనుసూరి నాగరత్నం తదితరులు ఉన్నారు.



# పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై రోజా అనుమానాలు

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఫలితాలపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఫలితం ప్రజా తీర్పులా లేదని, ఇది పూర్తిగా అధికార దుర్వినియోగం, అవకతవకల ఫలితమని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఓట్ల లెక్కింపులో తేడాలను గణాంకాలతో సహా వివరిస్తూ ఆమె తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. “2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల జడ్పీ టీసీ పరిధిలో వైసీపీ 62 ఓటు శాతం సాధించింది. అత్యంత ప్రతికూల పరిస్థితులలో జరిగిన ఎన్నికల్లో 62 శాతం ఓట్లు సాధించిన పార్టీకి, జగన్ అన్నకు అనుకూల వాతావరణం నెలకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో 8.95 శాతం ఓట్లు రావడం ఏమిటో?అదే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనుకూల పవనాలు వీచిన సమయంలో పులివెందుల జడ్పీ టీసీ పరిధిలో టీడీపీ సాధించింది 24 శాతం ఓట్లు మాత్రమే. ఎన్నికల హామీలు అమలు చేయకుండా పులివెందుల మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టిన ప్రతికూల పరిస్థితులలో టీడీపీకి 88 శాతం ఓట్లు రావడం ఏమిటో? మరోవైపు, ఐదుగురి స్వతంత్ర అభ్యర్థులకు వరుసగా 0, 1, 2, 3, 4 ఓట్లు రావడం ఏమిటో? అంటే... పోటీ చేసిన అభ్యర్థి తాలుకా ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి ఓటు వేయరా?

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

## ఆయకట్టు కింద ఉన్నరైతులకు ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





ఆళ్లగడ్డ ప్రతినిధిఆగష్టు 14, పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని రైతులతో గురువారం అన్నదాత సుఖీబవ విజయోత్సవ ర్యాలీ సుమారు 150 ట్రాక్టర్లతో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్థానిక వ్యవసాయమార్కెట్ యార్డులో రైతుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు అకౌంట్ లో వేస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటి విడుత 7 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రాయలసీమలోని తెలుగుగంగ, కె సి కెనాల్ ఆయకట్టు ఎక్కువ ఉన్న నియోజకవర్గం మన ఆళ్లగడ్డ నియోజకవర్గం అని, ఆయకట్టు కింద ఉన్న రైతులకు ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో సాగునీటి సలహాదారులుగా ఉన్న గంగుల ప్రభాకర్ రెడ్డి, కుమారుడు ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉండి రైతులకు ఏం న్యాయం చేయలేక పోయారని ఆమె విమర్శించారు. మనం అధికారంలో లేకపోయిన కూడా రైతుల కోసం పోరాడి రైతు పక్షాన నిలబడి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలాగా కృషి చేశామన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ కి, భూమా కుటుంబానికి రైతుల పైన ప్రేమ అని ఆమె తెలిపారు. సిద్ది సత్యనారాయణ, మండల టిడిపి కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, బీరువాల భాస్కర్, ఆరు మండలాల రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు.





# పులివెందుల విజయోత్సవం



కడప చీఫ్ బ్యూరో ఆగస్టు 14 పల్లె వెలుగు పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో ఘన విజయం సాధించిన మారెడ్డి లతా రెడ్డి ని ఎన్డీఏ కూటమి నాయకులు కడప నగరంలోని హరిప్రియ హొటల్‌లో కేక్ కట్ చేయించి అభినందించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి, పులివెందుల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.తర్వాత, కడప జిల్లా టీడీపీ పార్టీ నూతన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, మారెడ్డి లతాతో కలిసి విజయోత్సవ సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి , కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పులివెందుల ఇన్‌చార్జ్ బి.టెక్ రవి , పార్టీ సీనియర్ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు మరియు ఉత్సాహభరితమైన కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్ధృతంగా ప్రవహిస్తున్న మూసీ నది... మూసారాంబాగ్ వంతెనపై నుంచి వరద నీరు

హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాల కారణంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు వరద నీరు చేరుతుండటంతో అవి నిండుకుండలా మారాయి. దీంతో జలమండలి అధికారులు హిమయత్ సాగర్ గేట్లను ఎత్తి మూసీ నదిలోకి వరద నీటిని విడుదల చేశారు.బాపుఘాట్, జియాగూడ, పురానాపూల్, నయాపూల్, ఛాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వద్ద మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. జియాగూడ, పురానాపూల్ వద్ద పరివాహక ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. జియాగూడ బైపాస్‌లోకి వరద నీరు చేరడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలెవరూ వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. మూసీ నదిని ఆనుకొని ఉన్న పలు ఆలయాలు, శ్మశాన వాటికల్లోకి వరద నీరు చేరింది. ఛాదర్‌ఘాట్ వద్ద చిన్న వంతెనను తాకుతూ మూసీ నది ప్రవహిస్తోంది. మూసారాంబాగ్ వద్ద వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో రెండు రోజుల నుంచి రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు.

## తీజ్ ఉత్సవాలు గిరిజన సంస్కృతి,సంప్రదాయాలకు,పర్యావరణ జీవనానికి ప్రతీక...





**తీజ్ పండుగ గిరిజన యువతుల పండుగ...**

**శ్రావణ మాసంలో 9 రోజుల పాటు గిరిజన యువతులు పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ జరుపుకునే పండుగ తీజ్ పండుగ...**

**చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు తీజ్ పండుగకు ప్రతీకగా భావించి ఉత్సవాలు జరుపుకుంటారు...**

**బంజారా సోదర, సోదరీమణులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు**

**- తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 14 పల్లె వెలుగు గురువారం గోవిందరావుపేట మండల పసర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భూక్య సుమలత గారి ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి గారు విచ్చేసి తీజ్ ఉత్సవాలు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు, పర్యావరణ హిత జీవనానికి ప్రతీక అని అన్నారు. ఈ సందరరేగా కళ్యాణి మాట్లాడుతూ(శ్రావణమాసంలో తొమ్మిది రోజులపాటు గిరిజన యువతులు తమ సాంప్రదాయక పద్ధతుల్లో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో సకల జనులు సంతోషంగా ఉండాలని నిర్వహించే అత్యున్నత పండుగ తీజ్ పండుగ అని అన్నారు. తొమ్మిది రోజుల్లో చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు తీజ్ పండుగకు ప్రతీకగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారని అన్నారు. బిన్నత్వాలకు ఆవాసమైన భారత దేశంలో ప్రతి ఒక్కరు వారి పద్ధతుల్లో సర్వ మానవాళి శ్రేయస్సు కోసం, పర్యావరణ హితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని అన్నారు. తీజ్ పండగ అనగానే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది గిరిజన తండాలు, వారి కట్టు, బొట్టు, సంప్రదాయ న ృత్యాలు, గిరిపుత్రుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది ఈ పండగ అని, ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరిగే తీజ్ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని, తమకు మంచి వరుడు దొరకాలని పెళ్లీడు యువతులు తొమ్మిది రోజుల పాటు నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని అన్నారు. మన దేశంలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ఓ ప్రత్యేక స్థానముంది అని, ప్రపంచీకరణ ప్రాశ్చాత్య సంస్కృతులు తీవ్ర ప్రభావం చూపుతున్న నేటి ఆధునిక యుగంలోనూ తండాల్లో గిరిజనులు తమ సంప్రదాయాలను ఇంకా కొనసాగిస్తున్నారని అన్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనమే తీజ్ పండగ అని, ప్రతి ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే ఈ పండుగకు గిరిజన తండాలు వేదిక అవుతున్నాయని, ఎంతో చారిత్రక నేపథ్యం కూడా ఈ పండుగకు ఉంది అని అన్నారు. పెళ్లికాని యువతులు వెదురు తట్టలో పుట్ట మట్టిని తెచ్చి అందులో నవధాన్యాలు విత్తుతారని, తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ప్రతిరోజూ ఉదయం సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజలు చేస్తారని, తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జన వేడుకలను సంప్రదాయబద్దంగా జరుపుకుంటారని, నూతన వస్త్రాలు ధరించి సంప్రదాయ న ృత్యాలు, ఆటలతో అలరిస్తారని, నవధాన్యాల మొలకలను తండలోని ఆలయం వద్ద ఒక చోట చేర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తారని, నిమజ్జనం జరిపే చివరి రోజు వేడుకలు కన్నుల పండుగగా జరుగుతాయని అన్నారు. అలాగే బంజారా సోదర సోదరీమణులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యమంలో ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి తో పాటుగా మహిళా నాయకులు, గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచన నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.







**- ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వండి.**

**- క్షేత్రస్థాయి లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**- అత్యవసర పరిస్థితులు అయినందున సెలవులు రద్దు.**

**- అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలి.**

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (పల్లె వెలుగు


రానున్న రెండు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపధ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై టెలికాన్ఫరేన్స్ నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.భారీ వర్ష సూచనల నేపధ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, మూగ జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల ద ృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని, అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, వైద్యారోగ్య, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాల శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు రాబోయే రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. రానున్న రెండు రోజులు పాటు అవసరం ఉంటేనే ఇళ్ళ నుండి బయటకు రావాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని హితవు పలికారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు, వైర్లు తెగిపోవడం, ట్రాన్సార్మేర్లు కూలిపోవడం వంటివి చోటుచేసుకున్న సందరాలేలో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, జనజీవనస్తంభించిపోకుండా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, దారిమళ్ళింపు చర్యలలో పోలీసు అధికారులు, సిబ్బంది క్రియాశీలంగా పాల్గొనాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని పీ.హెచ్.సీలు, ఆసుపత్రులలో సరిపడా మందుల స్టాక్ ను అందుబాటులో పెట్టుకుని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశించారు. భారీ వర్ష సూచన నేపధ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా అప్రమత్తమై ఉన్నదని, ఎలాంటి పరిస్థితులు తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉన్నామని, ప్రజలు ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం ద ృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధ ృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## బ్రిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే కారణం.

**- ఇసుక లారీలను నియంత్రణ చేయకపోవడంతోనే కుంగిన బ్రిడ్జి**

**- బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 14 ( పల్లె వెలుగు అధికలోడుతో ఇసుక లారీలు నడుస్తూ క్రమంలో బ్రిడ్జి కుంగిపోయిందని దీనికి ప్రధాన కారణం ఇసుక దందానే అని ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి , ఒక ప్రకటనలో ఆరోపించారు ఈ మేరకు గురువారం ములుగు జిల్లాలోని జెడి మల్లంపల్లి మండలంలోని కెనాల్ దగ్గర ఉన్న కుంగిన బ్రిడ్జిని పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి పరిశీలించారు. తదనంతరం బడే నాగజ్యోతి మాట్లాడుతూ బిడ్జి కూలడానికి ప్రధాన కారణం ఇసుక దందానే, ఇసుక లారీలను నియంత్రణ చేయకపోవడంతో బ్రిడ్జి కూలిపోయిందని దీనికి బాధ్యత వహించాల్సిన అధికారులు చేతులెత్తయడం దురద ృష్టకరమని ఆమె అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూడా ఉందని ఆమె ఆరోపించారు.రోజురోజుకు వేయిల కొద్దీ ఇసుక లారీలు ఇసుకను తరలిస్తుండగా మంగపేట నుండి జెడి మల్లంపల్లి వరకు రోడ్లు గుంతల మయంగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం అధికారులు స్పందించడం అన్నారు.డి ఎం ఎఫ్ టి ఫండ్ ఉన్న కూడా రోడ్డు మరమ్మత్తుల కోసం నిధులు వినియోగించుకోవడంలేదని పత్రిక ముఖంగా ఆమె అధికారులు కోరారు. రాకపోకలకు అంతరాయ%శీ% జరుగుతుందని ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రత్యామ్నాయ మార్గాల కోసం కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తుందని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు పోరిక విజయరామ్ నాయక్, ఈసం రామ్మూర్తి,





రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాధురి రామయ్య, ఇరుప విజయ, ఆరేపల్లి కిషన్, కోడపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఆలయం చరిత్ర చాలా పురాతనమైనది.

### -ఇది శ్రీవేంకటేశ్వరస్వామి

మంత్రాలయం ఆగష్టు15 పల్లె వెలుగు (ప్రతినిధి) స్వామివారి ఆలయానికి సంబంధించిన సమాచారం. కలియుగంలో భక్తులను ఉద్ధరించడానికి స్వామివారు తిరుమలలో వెలసి భక్తులకు ఆరాధనా కేంద్రంగా ఉంది. తిరుమల దేవస్థానం చరిత్ర:-పురాణాల ప్రకారం తిరుమల పురాణంలో అది వరాహక్షేత్రంగా పేర్కొన బడింది. విష?వు అవతారమైన వరాహస్వామి ఇక్కడ వెలసినట్లు పురాణాలు చెబుతున్నాయి. తొండమాన్ చక్రవర్తి తిరుమల ఆలయం మరియూ ఆనందనిలయం తొండమాన్ చక్రవర్తి నిర్మించారని ప్రతీతి. విజయనగర కాలం:-విజయనగర రాజుల కాలంలో ఈ ఆలయం అభివ ృద్ధి చెందింది. అనేక మంది రాజులు ఈ ఆలయానికి విలువైన కానుకలు సమర్పించారు. టీటీడీ ఏర్పాటు:- 1933లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడి)ఏర్పడింది. ఇది ఆలయ నిర్వహణ, మరియు అభివ ృద్ధి బాధ్యతలు చేపట్టింది. క్షేత్రం:-తిరుమల వెంకటాద్రి పర్వతంపై ఉంది దీనిచుట్టూ ఏడుకొండలు ఉన్నాయి. తిరుమల ప్రాముఖ్యత:-కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు కొలుస్తారు. దర్శనప్రాముఖ్యత:- భక్తులు తిరుమల శ్రీవారిని దర్శంచు కోవడం ద్వారా పాపాలు తొలగిపోతాయని, పుణ్యం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ప్రధాన ఆలయాలు:- తిరుమలలో శ్రీవారి ఆలయంతోపాటు వరాహస్వామి ఆలయం, ఇతర చిన్న దేవాలయాలు ఉన్నాయి. ప్రధాన పండుగలు:- బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, నవరాత్రి ఉత్సవాల వంటి పండుగలు ఘనంగా నిర్వహిస్తారు.ప్రసాదాలు:- లడ్డు, పులిహోర, వడ, దద్ధోజనం వంటి ప్రసాదాలు భక్తులకు ఎంతో ప్రీతికరమైనవి.శ్రీవేంకటేశ్వరుని నమ్మికొలిచిన భక్తులకు ఆయన కొంగుబంగారమే.

## అంగారపర్ణుడి గర్వభంగం

మంత్రాలయం ఆగష్టు14 పల్లె వెలుగు (ప్రతినిధి) అంగారపరు?డనే గంధర్వుడు కుబేరుడి స్నేహితుడు. కుబేరుడంతటి వాడు తనకు స్నేహితుడై నందున గర్వం తలకు ఎక్కించుకున్నాడు . ఎంతటి వారి నైనా లెక్క చేయకుండా విచ్చలవిడిగా సంచరించేవాడు. పైగా స్త్రీ లోలుడు . అర్థరాత్రి వేళలో తన భార్యతో, అంతఃపుర కాంతలతో గంగానది వద్దకు వచ్చి జలక్రీడలతో వినోదం పొందేవాడు. అంగారపరు?డు జలక్రీడలాడే సమయంలో అటు వైపు ఎవరూ వచ్చేవారు కాదు. ఒకవేళ కర్మకాలి ఎవరైనా వచ్చినా, అతడి చేతిలో చచ్చి పరలోకగతులు అయ్యేవారు. అంగారపరు?డు ఇలా స్వైరవిహారం చేస్తున్న కాలంలో పాండవులు ఏకచక్ర పురంలో ఉండేవారు.

బకాసురుడిని భీముడు వధించాక ఇక ఏకచక్రపురంలో ఉండి చేసేదేమీ లేదని వారు భావించారు . ఈలోగా ద్రుపద మహారాజు ద్రౌపదీ స్వయం వరాన్ని ప్రకటించాడు. స్వయం వరానికి వెళ్లాలని పాండవులు ఉవ్విళ్లూరడంతో కుంతీదేవి అందుకు సమ్మతించింది. పాంచాల రాజ్యంలో సురక్షితంగా ఉండవచ్చని కూడా ఆమె తలపోసింది. ఒకనాడు పాండవులు ఏకచక్రపురాన్ని వీడి పాంచాల రాజ్యానికి కాలినడకన బయలుదేరారు. ఒకనాటి రాత్రి పాండవులు గంగానది సమీపానికి చేరుకున్నారు.గంగాతీరంలో సోమశ్రవ తీర్థంలో స్నానమాచరించి, గంగను పూజించాలని వారు సంకల్పించారు. అదేమార్గంలో అర్జునుడు ముందు నడవగా మిగిలిన వారు అతడిని అనుసరిస్తూ నడకను సాగించారు. వారు నది ఒడ్డుకు చేరుకునే సమయానికి అంగారపరు?డు తన అంతఃపుర కాంతలతో నదిలో జలక్రీడలు ఆడుతూ కేళీ వినోదంలో మునిగి ఉన్నాడు . అపరిచితుల పదఘట్టనలు వినిపించడంతో చిరాకుపడి ఒడ్డుకు వచ్చి, అర్జునుడినిఅడ్డగించాడు. అకస్మాత్తుగా గంధర్వుడు ప్రత్యక్షం కావడంతో అర్జునుడితోపాటు, అతడి వెనుకగా వస్తున్న పాండవులు కుంతీ దేవి తటాలున నిలిచి పోయారు.‘ఓరీ నరుడా! సంధ్యవేళలు, అర్ధరాత్రి సమయాలు యక్ష, గంధర్వ, దానవులు స్వేఛగా సంచరించే సమయాలు. ఎంతటి బలవంతులైన రాజులైనా నరులు ఈ సమయాల్లో ఈప్రాంతాల్లో సంచరించరు. అర్ధరాత్రివేళ నేనుసంచరించే ప్రాంతంలోకి ఎందుకు అడుగుపెట్టారు ? నేనెవరినో తెలియదా? నా పేరెప్పుడూ వినలేదా? నేను అంగారపరు?డిని. కుబేరుడికి అనుంగు మిత్రుడిని. ఇప్పటికైనా మించినది లేదు వెనుదిరిగి ప్రాణాలుదక్కించు కో%శీ%డి అంటూ గద్దించాడు.అర్జునుడు వాని పలుకులు విని నవ్వుతూ ‘సంధ్యా సమయాలు , అర్ధరాత్రి వేళల్లో సంచరించడానికి అశక్తులు, అరకేలు భయపడతారు. మాకు అలాంటి భయాలు ఏవీలేవు. నువ్వు కుబేరుడి మిత్రుడివి కావచ్చుగాక, ఇది పవిత్ర గంగానది. ఈనదిలో స్నానమాచరించే హక్కు , పూజలు చేసుకునే హక్కు అందరికీ సమానమే. ఇది నీ ఒక్కని సోత్తు కాదు అని బదులిచ్చాడు. అర్జునుడి ప్రత్యుత్తరంతో అంగారపరు?డు మండిపడ్డాడు. నన్నే ధిక్కరిస్తావా? ఎంత ధైర్యం ..? అంటూ అస్త్రాలను ఎక్కు పెట్టాడు. అర్జునుడు ఇక ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా తనగాండీవాన్ని సంధించాడు. ఇద్దరికీ హెూరా హెూరీ పోరు జరిగింది. చివరకు అర్జునుడు ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగించడంతో అంగార పరు?డు సోమ్మసిల్లి నేల కూలాడు. అర్జునుడు అతడిని పట్టితెచ్చి ధర్మరాజు కాళ్ళ ముందు పడేశాడు. ఈలోగా అంగారపరు?డి పట్టమహిషి కుంభీనన విలపిస్తూ కుంతీదేవి కాళ్లపై పడి తనకు పతిభిక్ష పెట్టాలంటూ వేడుకుంది. కుంతి ఆమెకు అభయం ఇచ్చింది. ఈలోగా అంగార పరు?డు స్ప ృహలోకి వచ్చాడు . కుంభీననకు తల్లి అభయ మివ్వడంతో ధర్మరాజు ఆమె కోరికను మన్నించి, అంగార పరు?డిని ఆమెకు అప్పగించాడు కుబేరుడంతటి వాడు నాస్నేహితుడనే గర్వంతలకెక్కి మిమ్మల్ని అడ్డుకున్నాను. మీ శౌర్యప్రతాపాలు తెలుసుకోలేక పోయాను. మన్నించండి అంటూ అంగారపరు?డు వేడుకున్నాడు. బలగర్వంతో ఎవరినీ కించపరచకు. ఎవరినీ హింసించకు. ప్రక ృతి ఏఒక్కరి సొత్తుకాదు అంటూ ధర్మరాజు అతడికి హితభోధ చేసి, విడిచిపెట్టాడు.

## శ్రీరంగం ఆలయం దైవద్వీపం

మంత్రాలయం ఆగష్టు14 పల్లె వెలుగు (ప్రతినిధి) విష?వుస్థానం తిరుచిరాపల్లి (ట్రిచి) తమిళనాడు. కావేరి మరియు కొల్లిడమ్ నదులు, శ్రీరంగనాథస్వామి ఆలయం అంకితమైన అతిపెద్ద అత్యంత పవిత్రమైన దేవాలయాలలో ఒకటి విష?వుకు. యొక్క మొట్ట మొదటిగా గౌరవించ బడింది. 08 దివ్య దెసమ్స్, ఈఆలయం ఒక ఆధ్యాత్మిక అయస్కాంతం భారతదేశం అంతటా వైష?వి. చారిత్రక ప్రాముఖ్యత: ఈఆలయం పురాతనకాలం నాటిది మరియు ఉందిప్రారంభసంగం సాహిత్యంలో పేర్కొన్నారు ఒకటవ శతాబ్దంలో చోళ, పాండ్యా నిర్మాణ పొరలతో హెుయసల, మరియు విజయనాగర రాజవంశాలు, ఆలయం ప్రతిబింబిస్తుంది ద్రావిడ నిర్మాణం దాని అత్యుత్త మమైనది. ఆలయం కూడా ఉంది. నాయకస్ పాలనలో రక్షించబడింది మరియు పునరుద్ధరించబడిందిమరియు మరాఠాలు.పురాణాల ప్రకారం, రంగనాథ విగ్రహం. విష?వు యొక్క రూపాన్ని తిరిగి పొందడం ప్రభువు ఆరాధించారు. విభీషనా రాజుకు వెళ్ళే ముందు రాముడు స్వయంగాలంక. తిరిగి వెళ్ళేటప్పుడు, దేవత ఉండటానికి ఎంచుకుందిశ్రీరంగం, దానిని శాశ్వతమైన పుణ్యక్షేత్రంగా మారుస్తుంది.ఆలయ ముఖ్యాంశాలు21 మెజెస్టిక్ గోపురాలతో సహా రాజగోపురం,ఆసియాలో ఎత్తైన ఆలయ టవర్లలో ఒకటి236 అడుగులు.భారీ కాంప్లెక్స్ 156 ఎకరాలకు పైగా వ్యాపించింది,

## పురాతన బంగారు సార్కోఫాగస్ వెలికి తీయబడింది.

మంత్రాలయం ఆగష్టు14 పల్లె వెలుగు (ప్రతినిధి) అలంకరించబడిన పురాతన గోల్డెన్ సార్కోఫాగస్, ఈజిప్ట్ యొక్క పురాతన శిధిలాలలో నాటకీయంగా వెల్లడైంది, పురావస్తు శాస్త్రవేత్తలు మరియు మీడియా యొక్క ఉన్మాదం మధ్య, మానవ చరిత్రను తిరిగి వ్రాయగల సామర్థ్యం గల ఫారోనిక్ ధనవంతులను బహిర్గతం చేసే అదుతేమైన ద్యోతకం, లేదా పర్యాటక బిలియన్ల నుండి మరియు ఆర్టిఫాక్ట్ కళ్ళ నుండి ఉపశమన కళ్ళ నుండి అధికారులు పెంచడానికి అధికారులు, లేదా పర్యాటక బిలిప్లను పెంచడానికి అధికారులు, లేదా ఉపశమన కళ్ళు? ఈజిప్ట్ యొక్క దేవతల లాంటి వారసత్వాన్ని నిరూపించే శాశ్వతమైన రహస్యాలను అన్లాక్ చేయడం గురించి మద్దతు దారులు ఆరాట పడు తున్నారు, గ్లోబల్ విస్మయాన్ని ప్రేరేపిస్తారు, అయితే విరో ధులు దీనినిప్రదర్శించిన లేదా దోపిడీ భ్రమ?గతంఏడుస్తుంది,కానీ వివాదాలు కోపంగా ఉన్నాయి!

## పురాతన బంగారు సార్కోఫాగస్ వెలికి తీయబడింది.

మంత్రాలయం ఆగష్టు14 పల్లె వెలుగు (ప్రతినిధి) అలంకరించబడిన పురాతన గోల్డెన్ సార్కోఫాగస్, ఈజిప్ట్ యొక్క పురాతన శిధిలాలలో నాటకీయంగా వెల్లడైంది, పురావస్తు శాస్త్రవేత్తలు మరియు మీడియా యొక్క ఉన్మాదం మధ్య, మానవ చరిత్రను తిరిగి వ్రాయగల సామర్థ్యం గల ఫారోనిక్ ధనవంతులను బహిర్గతం చేసే అదుతేమైన ద్యోతకం, లేదా పర్యాటక బిలియన్ల నుండి మరియు ఆర్టిఫాక్ట్ కళ్ళ నుండి ఉపశమన కళ్ళ నుండి అధికారులు పెంచడానికి అధికారులు, లేదా పర్యాటక బిలిప్లను పెంచడానికి అధికారులు, లేదా ఉపశమన కళ్ళు? ఈజిప్ట్ యొక్క దేవతల లాంటి వారసత్వాన్ని నిరూపించే శాశ్వతమైన రహస్యాలను అన్లాక్ చేయడం గురించి మద్దతు దారులు ఆరాట పడు తున్నారు, గ్లోబల్ విస్మయాన్ని ప్రేరేపిస్తారు, అయితే విరోధులు దీనిని ప్రదర్శించిన లేదా దోపిడీ భ్రమ? గతం ఏడుస్తుంది, కానీ వివాదాలు కోపంగా ఉన్నాయి!

# అవినీతి రహిత సమాజం కోసం కృషి చేద్దాం,





## ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు పిలుపు వెంకటాపురం మండల కమిటీ సమావేశం విజయవంతం హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు

ములుగు జిల్లా బ్యూరో, వెంకటాపురం/ వాజేడు, ఆగస్టు 14 ( పల్లె వెలుగు): సమాజంలో రోజురోజుకు అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ప్రతి పౌరుడు బాధ్యతగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం క ృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు పిలుపునిచ్చారు. ఎన్ హెచ్ ఆర్ సి వెంకటాపురం మండల అధ్యక్షులు జయ రాయుడు అధ్యక్షతన జరిగిన విస్త ృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ ముందుకు పోతుందని ఆయన అన్నారు. బలమైన ప్రజా వేదికను నిర్మించి రాజ్యాంగ చట్టాలను అనుసరించి తమ సంస్థ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న ప్రయత్నాల్లో విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందరరేగా వెంకటాపురం మండల కమిటీ నాయకులను ఆయన అభినందించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్? మాట్లాడుతూ తమ సంస్థ పెన్ను పేపర్ ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యాయ, అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికార ద ృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారం కోసం క ృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ సేవలో నిస్వార్ధంగా పనిచేస్తూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడానికి తమ సంస్థ సరైనవేదిక అని ఆయన తెలిపారు. సంస్థలో క్రియాశీలకంగా పనిచేసే వారికి త్వరలో గుర్తింపు కార్డులను, భారత చట్టాలకు సంబంధించిన గైడ్ లెన్స్ కూడా ఇస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సుభాషిని, మండల ఉపాధ్యక్షురాలు పద్మ, మండల నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# మన స్వాతంత్ర్య దినోత్సవం: మార్పులు – ప్రగతి : వీరుల త్యాగాలు



1947వ సంవత్సరం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఈ రోజు మన దేశ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు. స్వాతంత్ర్యం రాకముందు, బ్రిటిష్ పాలనలో భారతదేశం ఉండేది. బ్రిటిష్ వారు మన దేశ సంపదను దోచుకున్నారు. మన భారతీయులను అన్ని విధాలుగా అణచివేశారు. స్వాతంత్ర్యం రాకముందు భారతీయుల జీవితాలు చాలా కష్టంగా ఉండేవి. వారికి విద్య, వైద్యం వంటి ప్రాథమిక హక్కులు కూడా అందుబాటులో ఉండేవి కాదు. పేదరికం, నిరక్షరాస్యత వంటి సమస్యలు దేశంలో ఎక్కువగా ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో అనేక మార్పులు వచ్చాయి. మన దేశం ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది. మనకు రాజ్యాంగం వచ్చింది. మన భారతీయులందరికీ సమాన హక్కులు లభించాయి. దేశంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలలో చాలా అభివ ృద్ధి జరిగింది. మన దేశం ప్రపంచ దేశాలలో ఒక ముఖ్యమైన శక్తిగా ఎదిగింది. స్వాతంత్ర్యానికి ముందు భారతీయుల జీవన విధానం చాలా వెనుకబడి ఉండేది. విద్య, వైద్యం వంటి సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతీయుల జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి. విద్య, వైద్యం, ఉద్యోగం వంటి అవకాశాలు పెరిగాయి. పేదరికం, నిరక్షరాస్యత వంటి సమస్యలు క్రమంగా తగ్గాయి. ఈ మార్పులన్నీ మన దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే సాధ్యమయ్యాయి. స్వాతంత్ర్యం అనేది కేవలం రాజకీయ స్వేఛ్ఛ మాత్రమే కాదు, మన జీవితాలలో అనేక సానుకూల మార్పులను తెచ్చిన ఒక గొప్ప వరం. ఈ రోజు మనం అనుభవిస్తున్న స్వేఛ్ఛ, అభివ ృద్ధికి మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు కారణమని గుర్తుంచుకోవాలి. వారి త్యాగాలను గౌరవించాల్సిన అవసరం ఉంది.

**మహాత్మా గాంధీ** భారత స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారు. ఆయన అహింస, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలను అనుసరించి దేశానికి స్వాతంత్ర్యం సాధించారు. సహాయ నిరాకరణోద్యమం (1920), దండి మార్చ్ (1930), క్విట్ ఇండియా ఉద్యమం (1942) వంటి అనేక ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు. గాంధీజీ తన జీవితాన్ని దేశం కోసం, అట్టడుగు వర్గాల అభ్యుదయం కోసం అంకితం చేశారు. గాంధీజీ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఈ పోరాటాలలో ఆయన చాలాసార్లు జైలుకు వెళ్లారు. చివరకు, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించింది. గాంధీజీని జాతిపితగా గౌరవిస్తారు.

**జవహర్‌లాల్ నెహ్రూ** జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధానమంత్రి. గాంధీజీకి నమ్మకమైన అనుచరుడిగా, నెహ్రూ భారత స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన 1929లో లాహెూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించి "సంపూర? స్వరాజ్యం" తీర్మానాన్ని ఆమోదించారు. అనేక జైలు శిక్షలు అనుభవించారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణానికి క ృషి చేశారు. ఆయన లౌకికవాది, సామాజిక ప్రజాస్వామ్యవాది. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివ ృద్ధికి గొప్ప క ృషి చేశారు. పిల్లలంటే ఆయనకు అమితమైన ప్రేమ, ఆప్యాయత ఉండేవి.

**సర్దార్ వల్లభాయ్ పటేల్** వల్లభాయ్ పటేల్‌ను భారతదేశపు "ఉక్కు మనిషి" అని పిలుస్తారు. గాంధీజీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాలలో పటేల్ ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. బర్డోలి సత్యాగ్రహం వంటి ఉద్యమాలను విజయవంతంగా నడిపించారు. స్వాతంత్ర్యం తరువాత, భారత దేశంలో విలీనం కావడానికి నిరాకరించిన 500కు పైగా స్వదేశీ సంస్థానాలను ఆయన చతురతతో, రాజనీతిజ్ఞతతో భారతదేశంలో కలిపారు. దేశాన్ని ఏకీక ృతం చేయడంలో ఆయన చేసిన క ృషి అపారమైనది. ఆయన దేశానికి మొదటి ఉప ప్రధానమంత్రిగా, హెూంమంత్రిగా పనిచేశారు.

**సుభాష్ చంద్ర బోస్** సుభాష్ చంద్ర బోస్‌ను "నేతాజీ" అని పిలుస్తారు. ఆయన సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్ర్యం సాధించాలని నమ్మిన గొప్ప నాయకుడు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడటానికి "ఆజాద్ హింద్ ఫౌజ్" (భారత జాతీయ సైన్యం)ను ఏర్పాటు చేశారు. "నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే ఆయన నినాదం లక్షలాది మంది భారతీయులను ఉత్తేజపరిచింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడటానికి జపాన్ సహాయం తీసుకున్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా "ఝాన్సీ రాణి దళం" ఏర్పాటు చేశారు.

**రాణి లక్ష్మీ బాయి** ఝాన్సీ రాణి లక్ష్మీ బాయి భారత స్వాతంత్ర్య పోరాటంలో అసాధారణమైన ధైర్యం, దేశభక్తికి ప్రతీక. 1857 సిపాయిల తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించారు. తన దత్తపుత్రుడిని వారసుడిగా అంగీకరించని బ్రిటిష్ "డాల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని" ధైర్యంగా ఎదిరించారు. ఆమె తన రాజ్యాన్ని కాపాడుకోవడానికి చివరి శ్వాస వరకు బ్రిటిష్ సైన్యంతో పోరాడారు. ఆమె పోరాటం తర్వాతి తరాల స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చింది.

**భగత్ సింగ్** భగత్ సింగ్ ఒక యువ విప్లవ వీరుడు. భగత్ సింగ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేయాలని నమ్మారు. ఆయన "హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్"లో చేరి బ్రిటిష్ పాలనపై పోరాడారు. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు విసిరి బ్రిటిష్ వారికి నిరసన తెలిపారు. యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారు. ఆయన చిన్న వయసులోనే ఉరి తీయబడ్డారు. తన త్యాగంతో దేశభక్తికి గొప్ప చిహ్నంగా నిలిచిపోయారు.

ఈ వీరుల త్యాగాలు, పోరాటాలు మన స్వాతంత్ర్యానికి పునాది. వారిని మనం ఎప్పటికీ గౌరవించాలి.

**డా. బి.ఆర్. అంబేద్కర్** డా. బి.ఆర్. అంబేద్కర్ ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాత. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. అంటరానితనం, కులవివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం క ృషి చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశానికి మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాల హక్కుల కోసం పోరాడారు. డా. అంబేద్కర్ భారతదేశంలో విద్య, సామాజిక సంస్కరణలకు ఎంతగానో కృషి చేశారు.


**మౌలానా అబుల్ కలాం ఆజాద్** మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త. ఆయన భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. దేశంలో హిందూ–ముస్లిం ఐక్యత కోసం చాలా క ృషి చేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యం తరువాత, భారతదేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశాన్ని ముందుకు నడిపించారు.


**సరోజినీ నాయుడు** సరోజినీ నాయుడుని 'భారత కోకిల' అని పిలుస్తారు. ఆమె గొప్ప కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు. స్వాతంత్ర్య పోరాటంలో మహిళలను చైతన్యం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. మహాత్మా గాంధీతో కలిసి దండి మార్చ్‌లో పాల్గొన్నారు. ఆమె బ్రిటిష్ ప్రభుత్వంపై ధైర్యంగా పోరాడారు. స్వాతంత్ర్యం తరువాత, ఆమె ఉత్తర ప్రదేశ్ మొదటి మహిళా గవర్నర్‌గా పనిచేశారు.

**చంద్రశేఖర్ ఆజాద్** చంద్రశేఖర్ ఆజాద్ ఒక విప్లవ వీరుడు. భగత్ సింగ్‌తో కలిసి పోరాడారు. బ్రిటిష్ పాలనను అంతం చేయడానికి సాయుధ పోరాటాన్ని నమ్మారు. తాను బ్రతికుండగా బ్రిటిష్ వారికి చిక్కనని ప్రమాణం చేసి, ఆ ప్రమాణానికి కట్టుబడి చివరికి తనను తాను కాల్చుకున్నారు. ఆయన దేశభక్తి, త్యాగం యువతలో స్ఫూర్తి నింపాయి. వీరితో పాటు ఇంకా ఎంతోమంది అజ్ఞాత వీరులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. వారి త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేఛ్ఛ, స్వాతంత్ర్యం.

నంది పత్రిక తరపున సమస్త భారతీయులకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. బ్రిటిష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన అసంఖ్యాక స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఈ రోజు గౌరవించుకుందాం. స్వాతంత్ర్య స్ఫూర్తితో దేశాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు నడిపిద్దామని ప్రతిజ్ఞ చేద్దాం. వందేమాతరం! జై హింద్!

సేకరణ: పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)





## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర?యాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది"

అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది

## పావనతుంగాతీరం.. నిరంతర వేదసౌరభం.

### -అణువణువున ఆధ్యాత్మిక పరిమళాల సౌగంధం

### -వేద విశ్వవిద్యాలయానికి చేరువలో శ్రీమఠం విద్యాపీఠం

మంత్రాలయం ఆగష్టు14 పల్లె వెలుగు (ప్రతినిధి) పావన తుంగాతీరంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం ఆసాంతం వేదపరిమళాలతో, యగ్న యాగాదులు, క్రతువులతో సమ్మిళితమై ఆస్వాదకులకు పుణ్యధామమైంది. శ్రీరాఘవేంద్రస్వామి కొలువైన మంత్రాలయం శ్రీమఠం నేత ృత్వంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల సారథ్యంలో కొనసాగిన సంస్క ృత విద్యాపీఠంలో వేదపరిమళాల గుబాలింపు దశదిశల వ్యాప్తి చెందింది. వివరాలలోకి వెళ్ళితే.... పరమపూజ్య శ్రీసుజయీంద్ర తీర్థుల ఆశయం మేరకు ఆయన వారసులైన పరమపూజ్య శ్రీసుశమీంద్ర తీర్థులు మంత్రాలయంలో శ్రీమఠానికి అనుబంధంగా శ్రీగురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం ఏర్పాటు చేశారు. వేదాధ్యయణానికి విద్యార్థులు అంచెలంచెలుగా ఎదుగుతూ రావటం జరుగుతోంది. వందలాది మంది విద్యార్థులు సంస్కృతంతో పాటు ఇతర శాస్త్రాలను, వేదాలను అభ్యసిస్తున్నారు. సంస్క ృతంలో నిషా?తులైన సుమారు 25 మందికిపైగా పండితులు ఇక్కడ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈవిద్యా వనంలో నాలుగు వేదాలలో మాత్రమే విద్యార్థులు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈవేద విద్యాలయంలో ద్వైతవేదాంతం, తర్కశాస్త్రం, వ్యాకరణ శాస్త్రం, అలంకార శాస్త్రం మొదలగు శాస్త్రాలలో కూడా బోధన కొనసాగుతోంది. అంతే కాకుండా వేదభాష్యం, కంప్యూటర్ శిక్షణతో పాటు ఇక్కడి సంస్క ృత విద్యాపీఠం విద్యార్థులకు సామాజిక పరిజ్ఞానం కొరకు ఇతర పాఠ్యాంశాలను బోధించే ఏర్పాటు చేయటానికి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు ద ృష్టి సారించడం వల్ల ఇక్కడి విద్యార్థులు సమాజంలోని అన్నిరంగాల్లో రాణించే అవకాశాలు ఉంటాయని చెప్పవచ్చు. ఇక్కడ విద్యాధ్యయనం చేసిన వేద విద్యార్థులు తిరుపతి, చెన్నై, అనంతపురం, హైదరాబాదు, గుల్బర్గా, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న సంస్క ృత విద్యాపీఠాలలో,ఆలయాలలో, మఠాల్లో అధ్యాపకులుగా, పురోహితులుగా కొనసాగు తున్నారు. ఈవేద విద్యాలయంలో భారత, భాగవత, రామాయణ ఇతిహాసాలతో పాటు అష్టాదశ పురాణాలు, వేదాంతంకు సంబంధించిన తాలపత్ర గ్రంథాలు 200 పైగా,1000కి పైగా లిఖిత గ్రంథాలు ఉన్నట్లు శ్రీమఠం పండితులు పేర్కొంటున్నారు. ఇక్కడ వేద విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత విద్య, భోజన, వసతి సదు పాయాలను శ్రీమఠం యాజమాన్యమే కల్పిస్తోంది. ఈవిద్యాపీఠం ప్రిన్సిపాల్ గా డాక్టర్ వాదిరాజాచార్యులు కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో కర్నాటక రాష్ట్ర అప్పటి ముఖ్యమంత్రి హెూదాలో యద్యూరప్ప సంస్క ృత విద్యాపీఠం స్థాయిని కల్పిస్తామని హామీనివచవడం జరిగింది. ఈకారణంగా శ్రీమఠం రు 3.50 కోట్ల అంచనాతో శ్రీమఠం గోశాల సమీపంలో సువిశాలమైన స్థలంలో విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి అంకురార్పన జరిగింది. వేదవిద్యార్థులకు భవిష్యనిధి– (డాక్టరు వాదిరాజాచార్యులు, ప్రిన్సిపాల్)సంస్కృత విద్యాపీఠం. శ్రీరాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠంలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు భవిష్యనిధి ఏర్పాటుచేసి విద్యార్జన పూర్తిచేసిన విద్యార్థులకు సంస్కృత విద్యాపీఠం ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. శ్రీరాఘవేంద్ర స్వామికి భక్తులు సమర్పించిన విరాళంలో ప్రతి పేద విద్యార్థికి రు 38 వేల రూపాయలను వారివారి పేరున బ్యాంకులో ఫిక్సెడ్ డిపాజిట్ చేయడం జరిగిందని డాక్టరు వాదిరాజా చార్యులు పేర్కొన్నారు. వేదవిద్యార్థి చివరి ఘట్టం శ్రీమన్యాయసుదాధ్యయనం పూర్తి చేసేసరికి 12 సంవత్సరాలు పడుతుందని ఈలోగా ఫిక్సెడ్ డిపాజిట్ లక్ష రూపాయలకు పైగా అవుతుందని ఆ డబ్బు విద్యార్థి బయటకు వెళ్ళిన తర్వాత ఏదైనా ఉద్యోగం వచ్చేవరకూ పోషణకు ఉపయోగపడుతుందన్నది పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థుల ఆశయమని ప్రిన్సిపల్ డాక్టరు వాదిరాజాచార్యులు వివరించారు. దీనికి అదనంగా పీఠాధిపతులు మరో లక్ష రూపాయలను ఇవ్వడం జరుగుతోందని ప్రిన్సపాల్ డాక్టరు వాదిరాజాచార్యులు తెలిపారు.

## గొట్టాలు పట్టుకొని తిరిగే వారు, -యూట్యూబ్ ఐడి పెట్టుకొని చెలామణి అవుతున్నవారు -అసలు జర్నలిస్టులు కారు:

మంత్రాలయం ఆగష్టు14 పల్లె వెలుగు (ప్రతినిధి) హైకోర్టు తీర్పు. రిపోర్టర్ అని చెప్పు కొనే వారికి చెంపపెట్టు. యూట్యూబ్, ఆర్ఎన్ఐ లేని పత్రికల ఐడి కార్డులా ఆర్ఎన్ఐ లేకుంటే పత్రిక కాదు, పాంప్లెట్ అదికనీస డిగ్రీ అర్హత లేకుంటే రిపోర్టర్ కానే కాదు. పదవ తరగతి చదవని వారు కూడా ప్రదాన పత్రికలకు రిపోర్టర్లు అయ్యారు.దాదాపు 75 శాతం మంది అర్హత లేని వాళ్లే రిపోర్టర్ గా చలామణి. వీళ్లకు సమస్యలు అసలే రాయడానికి రాదు, వాట్సాప్ గ్రూప్ బ్యాచ్ రిపోర్టర్లు వాళ్లకు ఓ అర్హత ఉండదు, ఓఅక్షరం రాయటానికి రాదు, ఒక సమస్య గుర్తించడం తెలియదు, యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని సీఈఓలు అంటారు, ఆర్ ఎన్ ఐ అనుమతులు లేని పత్రికలు పాంప్లెట్. వాటికి కూడా ఐడి కార్డు స ృష్టించి రిపోర్టర్లను జాయిన్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. పాంప్లెట్లోకి కూడా రిపోర్టర్లను పెట్టుకోవడం ఇప్పుడు సర్వసాధారంగా మారంది.మార్కెట్లో చాలా పత్రికలకు ఆర్.ఎన్.ఐ గుర్తింపు లేదు. వాటిలో పనిచేసే రిపోర్టర్లు నకిలీ రిపోర్టర్ గా పరిగణించబడతారు. జర్నలిస్ట్ అని చెప్పు కొనే వారికి తగిన అర్హతలు ఉండాలి. నేడు పుట్ పాత్ పూలబండి నడుపు వారినుంచి.మెకానిక్ పని చేసే పరిశ్రమలో వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పుకు తిరుగు తున్నారు. జర్నలిజంలో ఉండే వారు కనీస విద్యా అర్హత డిగ్రీ ఉండాలి. అది కూడా సంస్థ ఐడి పొంది ఉండాలనే నియమాలు ఉన్నాయి. కనీసం న్యూస్ ఏ విదంగా రాయలేని వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పు కొను చున్నారు. కొన్ని ప్రధాన పత్రికలలో పనిచేసే వారు కనీసం పదవ తరగతి కూడా పాస్ కానీ వాళ్లు చాలామంది జర్నలిస్టులు అయిపోయారు. ప్రభుత్వ స్థలాలు కొట్టేస్తున్నారు. రిపోర్టర్ అని చెప్పుకోని తిరుగు తున్నారు. వారికి కనీస విద్యార్హత లేకున్నా జర్నలిస్టు బోర్డు పెట్టుకొని ప్లాట్స్ మింగేస్తున్నారు. నేడు జర్నలిజంలో నైతిక విలువలు లేకుండా పోతున్నాయి. కనీస విద్యార్హత లేని వారుసంస్థలకు డబ్బులు కట్టి అక్రీడిడేషన్ కార్డు కొనుక్కొని జర్నలిజం అంటే చులకన భావం తెస్తున్నారు. అక్షరం విలువ తెలియని వారు కూడా జర్నలిస్టులుగా కొత్త అవతారం ఎత్తుతున్నారు. కనీస విద్యా అర్షత లేని ఇలాంటి వారు తెలంగాణ, ఆంధ్ర వ్యాప్తంగా చాలామంది ఉన్నారు. దాదాపు 75 శాతం మంది నకిలీ రిపోర్టర్లే రాజ్యమేలు తున్నారు. వాట్సప్ గ్రూపులలో వచ్చిన వార్తలు యధావిధిగా పెట్టి రిపోర్టర్ అంటూ పెటరేగిపోతున్నారు. కనీసం వాట్సప్ వార్తలు కూడా ఎడిట్ చేయలేని దరిద్రులు వీళ్లు. జర్నలిజం పేరున చెలామణిలో ఉన్నారని తెలుస్తోంది. యూట్యూబ్ ఛానల్, ఆ టీవీ, ఆర్ ఎన్ ఐ అనుమతి లేని పత్రికలకు రిపోర్టర్లు అనుకునే వాళ్ళు కోర్టు చెప్పిన తీరులో జర్నలిస్టు కారని స్పష్టం అవుతుంది. జర్నలిజం పేరు చెప్పుకొనే వారికి కోర్టు తీర్పు కనువిప్పు తెచ్చింది. వార్త రాయలేని వ్యక్తులు టివిల సంస్థల పేరున జర్నలిజం పేరును దిగజార కుండ తగిన చర్యలు చేపట్టాలి. రాష్ట ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు అనే పదం విలువలు పెంచాలి. కనీస డిగ్రీ అర్హతలు ఉన్న వాళ్లకు డిపిఆర్ఓల సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించి పాసైన వారికే అక్రిడేషన్ కార్డు జారీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి.

## ఆపరేషన్ సిందూర్ హీరో ఏకే భారతికి సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్

'ఆపరేషన్ సిందూర్' సమయంలో తన వాక్చాతుర్యంతో, నిశిత మేధస్సుతో దేశవ్యాప్తంగా హీరోగా నిలిచిన ఎయిర్ మార్షల్ అవధేష్ కుమార్ భారతికి ప్రతిషా'త్మక పురస్కారం లభించింది. దేశ రక్షణలో ఆయన చూపిన అసమాన ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశంలోని అత్యున్నత యుద్ధ సేవా పురస్కారమైన 'సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్'తో గౌరవించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల సిబ్బందికి అందించే శౌర్య, సేవా పురస్కారాల జాబితాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఆమోదించారు. ఈ జాబితాలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి పేరు ప్రత్యేకంగా నిలిచింది. బీహార్‌కు చెందిన భారతి, ప్రస్తుతం ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో శత్రు లక్ష్యాలను గుర్తించి, వాటిని విజయవంతంగా అమలు చేయడంలో ఆయన వ్యూహాత్మక నైపుణ్యం కీలక పాత్ర పోషించింది. ఆపరేషన్ సమయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడిన తీరు దేశ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మే 13న జరిగిన ఓ సమావేశంలో ఆయన రామచరితమానస్‌లోని 'బినయ్ న మానత్ జలధి జడ్, గయే తీన్ దిన్ బీత్, బోలే రామ్ సకోప్ తబ్, భయ్ బిను హెూయి న ప్రీతి' అనే పంక్తులను ఉటంకిస్తూ... 'తెలివైన వారికి సైగ చేస్తే చాలు' అని పరోక్షంగా పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక పంపారు. ఈ ఒక్క వ్యాఖ్యతో ఆయన దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. అంతేకాకుండా, పాకిస్థాన్‌లోని కైరాణా హిల్స్‌పై వైమానిక దళం దాడి చేసిందా అని ఓ విలేకరి ప్రశ్నించగా.. 'అక్కడ అణు కేంద్రాలు ఉన్నాయని మీ ద్వారా తెలిసినందుకు ధన్యవాదాలు. ఆ విషయం మాకు తెలియదు. మేము కైరాణా హిల్స్‌పై దాడి చేయలేదు' అని ఆయన వ్యంగ్యంగా బదులిచ్చిన తీరు ఆయన సమయస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా రాష్ట్రపతి మొత్తం 127 శౌర్య పురస్కారాలు, 40 విశిష్ట సేవా పురస్కారాలకు ఆమోదం తెలిపారు. వీటిలో 4 కీర్తి చక్ర, 15 వీర్ చక్ర, 16 శౌర్య చక్ర, 58 సేనా పతకాలు, 26 వాయుసేనా పతకాలతో పాటు 7 సర్వోత్తమ్ యుద్ధ సేవా పతకాలు ఉన్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com